

నిష్పక్షపాత వార్తల నిలయం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం 21-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 278 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888








# ఊపులో ఊపు..

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

# గెలుపులో గెలుపు!

## ముందు పరిషత్ ఎన్నికలు మేలు!










## వెనువెంటనే పరిషత్ ఎన్నికలు నిర్వహించాలని సీఎం రేవంత్ ఆలోచన

- ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేని సమయం. • ప్రజా వ్యతిరేకత పెద్దగా లేదు.
- బీఆర్ఎస్ చేస్తున్న అసత్య ప్రచారాలు జనం నమ్మడం లేదు.
- ప్రభుత్వం మీద ప్రజలకు విశ్వాసం తగ్గలేదు.
- బీఆర్ఎస్ ను నమ్మడానికి జనం సిద్ధంగా లేరు.
- బీఆర్ఎస్, బీజేపీ ల వైరం ప్రజలకు అర్థమైపోయింది.
- రెండు పార్టీల వల్ల ప్రజలకు ఉపయోగం లేదని తెలిపోయింది.
- కేంద్రం నుంచి బీజేపీ ఎంపీలు నిధులు తెచ్చే శక్తి లేదని తెలిసిపోయింది.
- బీజేపీ నాయకులను ఆ పార్టీ కార్యకర్తలు నమ్మడానికి ధైర్యం చేయడం లేదు.
- ఆ పార్టీలో వున్న లుకలుకలు బీఆర్ఎస్ కు అనుకూలంగా మారక ముందే పరిషత్ ఎన్నికలు నిర్వహించాలి.
- కాంగ్రెస్ శ్రేణులు మంచి ఊపులో వున్నారు.
- ఎన్నికలకు కష్టపడి పనిచేస్తున్నారు.
- పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారు.
- గెలుపు బాధ్యతలు నాయకులు, కార్యకర్తలు మోస్తున్నారు.
- వారికి కూడ పదవులొస్తాయన్న నమ్మకం బలపడింది.
- ఇతర పార్టీల నుంచి వలసలు పెరిగే అవకాశం కనిపిస్తోంది.
- ఆలస్యం అమృతం విషమౌతుంది.
- వేడిలో వేడి ఎన్నికలు పూర్తి చేస్తే గట్టం గడిచిపోతుంది.
- పదేళ్ల తర్వాత పదవులొస్తే పార్టీ మరింత బలపడుతుంది.
- వచ్చే ఎన్నికలకు నాయకులను ఇప్పటి నుంచే సన్నద్ధం చేసినట్లుఔతుంది.

హైదరాబాద్, నేటిధాత్రి:

వేడిగా వున్నప్పుడే ఇనుమును వంచాలి. జనం ఆదరణ వున్నప్పుడే ఎన్నికలకు వెళ్లాలన్న సూత్రాన్ని రేవంత్ సర్కార్ పక్కాగా అమలు చేస్తోంది. వరుసగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుస్తూ వస్తోంది. నిజానికి కాంగ్రెస్ పార్టీ కూడా ఇంతటి విజయాలను ఆరు నెలల క్రితం ఊహించలేదు. కిందిస్దాయి నుంచి పై స్దాయి దాకా ఆ నమ్మకం కలగలేదు. ఎందుకంటే ప్రతిపక్ష బిఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలు బలంగా ప్రజల్లోకి వెళ్లాయన్న భావన కాంగ్రెస్ నాయకుల్లో కనిపించింది. దాంతో స్దానిక సంస్ధల ఎన్నికలు కావాలని కూడా కాంగ్రెస్ శ్రేణులు ప్రభుత్వం మీద ఒత్తిడి తేలేదు. సరైన సమయం చూసడి ప్రభుత్వం నిర్వహిస్తుందని అనుకున్నారు. డిల్లీ నుంచి కూడ పరిశీలకులు వచ్చి, ఎన్నికల నిర్వహణ మీద నాయకులు,కార్యకర్తలతో రాష్ట్ర వ్యాప్తంగా చర్చలు కూడా జరిపారు. ఆ సమయంలో కాంగ్రెస్ నాయకులు ఇది అనువైన వాతావరణం కాదనే తేల్చి చెప్పారు. ఆ సమయంలో హైడ్రా దూకుడు కొనసాగింది. పైగా ఎరువుల కొతర తీవ్రంగా వుంది. ఈ రెండు కారణాలు స్దానిక సంస్ధల ఎన్నికల మీద ప్రభావం పడతాయన్న భావన అందరూ వ్యక్తం చేశారు. అనుకోకుండా కాంగ్రెస్‌కు జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక వరమైంది.ఆ ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి ఖాయమని కాంగ్రెస్ నాయకులు కూడా అనుకున్నారు. ప్రచారం చేయడానికి కూడా పెద్దగా పెద్ద పెద్ద నాయకులే ఆసక్తి చూపలేదు. ఒక్కసారిగా ఎవరూ ఊహించని అభ్యర్ధిని సిఎం. రేవంత్‌రెడ్డి తెరమీదకు తేవడం, స్వయంగా ఆయన ప్రచారం నిర్వహించడంతో వార్ వన్ సైడ్ అయ్యింది. అలా మారుతుందని ప్రతిపక్ష బిఆర్ఎస్ కలలో కూడా ఊహించలేదు. సిఎం. రేవంత్ రెడ్డి వేసిన ఎత్తుల ముందు బిఆర్ఎస్ చిత్తయిపోయింది. జనంలో వ్యతిరేకత వుందన్న బిఆర్ఎస్ మాటలకు చెల్లు చీటి రాసింది. ఆ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యమైన విజయం సాదించింది. ఎవరూ ఊహించనంత మెజార్టీ వచ్చింది. దాంతో సిఎం. రేవంత్‌రెడ్డికి మరింత విశ్వాసం పెరిగింది. సర్పంచ్ ఎన్నికలకు వెళ్లారు. ఉప ఎన్నిక గెలుపుతో వున్న కాంగ్రెస్ శ్రేణుల్లో ఒక్కసారిగాఊపు వచ్చింది. అంతకు ముందు పంచాయితీ ఎన్నికల్లో పోటీ చేద్దామా లేదా? అన్న డైలమాలో వున్న అనేక మంది నాయకులు తర్వాత ముందుకొచ్చారు. టికెట్ నాకంటే నాకు అని పోటీ పడ్డారు. అంతగా కాంగ్రెస్ పుంజుకున్నది. నిజానికి ప్రజల్లో ప్రజా ప్రభుత్వం మీద ప్రజా వ్యతిరేకత లేదు. రేవంత్ సర్కారు మీద ప్రజలకు ఎలాంటి అనుమానం లేదు. కాని బిఆర్ఎస్‌చేసిన అసత్య ప్రచారం నిజమని కాంగ్రెస్ నాయకులే నమ్మడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్దితి వచ్చింది. జూబ్లీ ఉప ఎన్నికను ఎలా మలుపు తిప్పారో, అలాగే పంచాయితీ ఎన్నికలను కూడాసిఎం. రేవంత్‌రెడ్డి మలుపు తిప్పారు. తాను సిఎంగా వుండి ప్రచారానికి వెళ్లనని అనుకోలేదు. ప్రజల్లోకి వెళ్లారు. సభలు నిర్వహించారు. ప్రజలకు భరోసా కల్పించారు. పంచాయితీ ఎన్నికలను కూడా వార్ వన్ సైడ్ చేశారు. అప్పటికే దెబ్బమీద దెబ్బ పడుతున్న బిఆర్ఎస్‌కు కోలుకోలేని పరిస్తితి ఎదురయ్యేలా చేశారు. ఎన్నికలంటే బిఆర్ఎస్ భయం పుట్టేలా సిఎం. రేవంత్‌రెడ్డి ఎన్నికలను నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్‌ను కోలుకోకుండా చేస్తున్నారు. ఇక ఎన్నికలు అనే పదం బిఆర్ఎస్ నేతలకు నోటికి రాకుండా చేస్తున్నారు. అంతకు ముందు ఊ అంటే ఎన్నికలకు వెళ్లాలని సవాలు చేసేవారు. పంచాయితీ ఎన్నికల ఓటమి నుంచి బిఆర్ఎస్ తేరుకోకముందే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించారు. అక్కడ కూడా బిఆర్ఎస్‌ను చావు దెబ్బ కొట్టారు. పంచాయితీ ఎన్నికలు పార్టీ గుర్తులు కాకపోవడంతో, తమ ఖాతాలో వేసుకున్నారని కాంగ్రెస్‌ను ఆడిపోసుకున్న బిఆర్ఎస్‌కు మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కూడా దిమ్మతిరిగే సమాధానం చెప్పారు. రేవంత్ సర్కారుకు ప్రజలు అండగా వున్నారని, ఆదరిస్తున్నారని, గెలుపులు అందిస్తున్నారని తెలిపోయింది. నిజానికి జనంలో ప్రభుత్వం మీద వ్యతిరేకత పెద్దగా లేదు. కాని అలాంటి వాతావరణం వున్నట్లు ఊహించుకొని అసత్య ప్రచారం చేసుకున్న బిఆర్ఎస్ ప్లాన్ బూమ్‌రాంగ్ అయ్యింది. డామిట్ కథ అడ్డం తిరిగింది. మున్సిపల్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు సాదిస్తామని బిఆర్ఎస్ మళ్లీ పగటి కలలు కని, కారు బోల్తా పడింది. కనీసం పది శాతం చైర్మన్‌లు కూడ గెల్చుకోలేకపోయంది. ప్రజల్లో ప్రభుత్వం మీదవ్యతిరేకత వుంటే కాంగ్రెస్‌కు ముప్పై నలభై చైర్మన్‌లకన్నా దాటకూడదు. కాని ప్రతిపక్షానికి పట్టు మని ఇరవై చైర్మన్‌లు కూడా రాలేదు. అంటే ప్రజల్లో బిఆర్ఎస్‌కు ఆదరణ లేదన్నది తేలిపోయింది. ఇలా వరుస విజయాలతో దూసుకుపోతున్న తరుణంలోనే పరిషత్ ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే ముందు జిహెచ్ఎంసి ఎన్నికలు నిర్వహిస్తారా? లేక పరిషత్ ఎన్నికలు నిర్వహిస్తారా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి వుంది. ఏ ఒక ఎన్నిక మాత్రం పక్కాగా త్వరలోనే జరుగుతుంది. ఎప్పుడూ ఎన్నికల వాతావరణం వుండేలా చేసి, సరికొత్త రాజకీయ వ్యూహన్ని సిఎం. రేవంత్‌రెడ్డి అమలు చేస్తున్నారు. నిజానికి సర్పంచ్ ఎన్నికలతో పాటు, పరిషత్ ఎన్నికలు కూడా ఏక కాలంలో నిర్వహించేవారు. కాని ఇప్పుడు అదును చూసి, బిఆర్ఎస్‌ను దెబ్బ మీద దెబ్బ లేవకుండా కొట్టాలంటే కూడా ఎన్నికలను కూడా వ్యూహాత్మకంగా నిర్వహిస్తూ సరికొత్త రాజకీయాన్ని సిఎం. రేవంత్ రెడ్డి రుచి చూపిస్తున్నారు. బిఆర్ఎస్ నాయకులకు కళ్లు బైర్లు కమ్మేలా చేస్తున్నారు. గతంలో ఎన్నికలు, ఎన్నికలు అని కలవరించిన బిఆర్ఎస్‌కు ఎన్నికలంటేనే చలి జ్వరం వచ్చేలా చేస్తున్నారు. కలలో కూడా బిఆర్ఎస్ నాయకులు ఎన్నికలంటేనే ఉలిక్కిపడేలా చేస్తున్నారు. ఇదే ఊపులో మెజార్టీ పరిషత్‌ను సొంతం చేసుకునేలా సిఎం. రేవంత్ వ్యూహాలు రచిస్తున్నారు. అయితే తెలంగాణలో పరిషత్‌లను రద్దు చేసే యోచనలో ప్రభుత్వం వుందంటూ ఓ వార్త చక్కర్లు కొడుతోంది. అది ఎంత వరకు వాస్తవం కాదు. ప్రభుత్వం ఒక వేళ ఆ ఆలోచన చేసినా అది సాధ్యమయ్యే పని కాదు. ఒక వేళ అదే ఆలోచన ప్రభుత్వం చేసినా కాంగ్రెస్ నాయకులే ఊరుకోరు. ఏది ఏమైనా పరిషత్ ఎన్నికలు జరగడం అనివార్యం. నిజానికి ఒకప్పుడు రెండంచెల విధానమే వుండేది. దానిని మూడంచెల విధానానికి మార్చిన తొలి రాష్ట్రం ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్. దేశంలో ఏ రాష్ట్రంలో లేనప్పుడే మూడంచెల విధానాన్ని తీసుకొచ్చి, దేశానికే ఆదర్శంగా నిలిచింది ఉమ్మడి తెలుగు రాష్ట్రం. అలాంటిది ఇప్పుడు పరిషత్‌లను తొలగించి, రెండంచెల విధానం తీసుకురావడం సాద్యం కాదు. 73 వ రాజ్యాంగ సవరణ ద్వారా తెచ్చిన ఈ విదానాన్ని మార్చే అవకాశం లేదు. 234 అదికరం ప్రకారం 73,74 రాజ్యాంగ సవరణలను మళ్లీ సవరించాల్సి వుంటుంది. అందుకు సాదారణ మెజార్టీ సరిపోదు. రెండింట మూడో వంతు సభ్యుల ఆమోదం పార్లమెంటు తెలిపితే తప్ప మార్చే అవకాశం వుండదు. అయినా ప్రజలకు మెరుగైన పాలన, పాలనా వికేంద్రీకరణల కోసం చేపట్టిన గొప్ప కార్యక్రమం మూడంచెల విదానం. దానిని మార్చుడం అంటే మళ్లీ పాత రోజుల్లోకి వెళ్లడమే అవుతుంది. అలాంటి తిరోగమనం కోరుకోవడం సరైంది కాదు. ఉమ్మడి రాష్ట్రంలో మూడంచెల విదానం తీసుకొచ్చినప్పుడు ఎంపిటిసిలు, జడ్పీటీసిలు లేదు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ కాలంలో మండల్ పరిషత్ ప్రెసిడెంటును మండల ప్రజలంతా కలిసి ఎన్నుకునేవారు. జడ్పీ చైర్మన్‌ను జిల్లా ప్రజలంతా కలిసి ఎన్నుకునేవారు. దాని వల్ల ప్రతిపక్షాలకు చెందిన నాయకులు ఒక వేళ ఎంపిపిగా, జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఎన్నికైతే ప్రభుత్వానికి ఇబ్బందికరమైన పరిస్దితులు వస్తాయని ఆలోచన చేసి, ఈ రకమైన విదానం తెచ్చారు. అప్పటి నుంచి రెండు గ్రామాలకు ఒక్కరుగా ఎంపిటిసిలు, ప్రతి మండలం నుంచి ఒక జడ్పీటిసిలను ఎన్నుకొని, ఎంపిపిలు, జడ్పీ చైర్మన్‌లను ఎన్నుకునే విధానం తెచ్చారు. అది కూడా 73,74 రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఎన్నికల నిర్వహణ జరుగుతోంది. దానిని ఇప్పుడు తొలగించడం అసాద్యం.గతంలో తెలంగాణ వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఆలోచన చేసిందన్న వార్తల్లో నిజం లేదు.




మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

“నేటిధాత్రి” 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది “అక్షరం”

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో “20 మైలు రాళ్ళు” దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ “21 వ వసంతం” లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

“నేటిధాత్రి” అక్షర ప్రయాణంలో మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....





మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999



# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక



శనివారం 21-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 278 రూ॥ 6.00

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా, ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు" దాటుకొని ముందుకు సాగుతూ, తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని, తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"21 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన, అందిస్తున్న సహాయ, సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్పూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

21 వసంతాల అక్షరోద్యమం



మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

21st ANNIVERSARY 2004-2025

శనివారం 21-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 278 రూ॥ 6.00





# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం



- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సీఎం రేవంత్ రెడ్డి


న్యూఢిల్లీ, నేటిధాత్రి:
గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని,



నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేధస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి.

04లో

## ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు



మెదక్, నేటిధాత్రి:
జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురి కావడంతో ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

## జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి




కాంగ్రెస్ అధిష్టానానికి జగ్గారెడ్డి వినతి

04లో

హైదరాబాద్, నేటిధాత్రి:
కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ లజీవన్

## కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు

04లో



- కంప్యూటింగ్ పరికరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్
- 2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

# ప్రపంచమంతా మాట్లాడుతుంది

## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న



ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ

04లో

## భూపాలపల్లి కోర్టులో ఏసీబీ రైడ్స్..

రూ. 5 వేల లంచం తీసుకుంటూ దొరికిన సిబ్బంది



భూపాలపల్లి జిల్లా, నేటిధాత్రి:
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కోర్టులో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి లంచం తీసుకుంటున్న సిబ్బందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఒక కేసుకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీలు ఇచ్చేందుకు ఐదు వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిన స్టెనోగ్రాఫర్ సాయి చరణ్, సిబ్బంది పున్నం రజిత, కొమ్ము సునీతలను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కోర్టు ఆవరణలోనే ఈ సోదాలు జరగడం స్థానికంగా కలకలం రేపింది. ప్రస్తుతం ఏసీబీ అధికారులు వీరిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ జరుపుతున్నారు.



## ఏసీబీ వలలో మంథని సబ్‌రిజిస్ట్రార్

- భూమి రిజిస్ట్రేషన్‌కు రూ. 16,500 లంచం డిమాండ్
- డాక్యుమెంట్ రైటర్ ద్వారా వసూళ్లు
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

కరీంనగర్, నేటిధాత్రి:
ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎలా

05లో



## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

05లో

## మండలిలో వైసిపి మహాపచారం

- చెప్పులు, షూస్ వేసుకుని దేవుడి ఫొటోల ప్రదర్శన
- మండలి ఛైర్మన్ ఛాంబర్ ముందు కూటమి నేతల నిరసన



అమరావతి, నేటిధాత్రి:
ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను

04లో




## స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

- ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు
- ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి

హైదరాబాద్, నేటిధాత్రి:
స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం

04లో



- ఏపీ పోలీస్ అధికారుల తీరుపై మండిపడ్డ సుప్రీం
- నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ఆదేశం

## డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:
వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో జరుగుతున్న జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సమగ్ర దర్యాప్తు చేస్తారా లేక..కేసును సిబిఐకి అప్పగించమంటారా అని నిలదీసింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈకేసును విచారించింది. నవంబర్ 18లోపు విచారణ

04లో

# వరంగల్ రైతులపై కాంగ్రెస్ కక్ష

ఏపీకి నీళ్లు వదిలేందుకే దేవాదుల మోటార్లు బంద్ పెట్టారా?

మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

- గోదావరిలో ప్రవాహం ఉన్నా ఎందుకు లిఫ్ట్ చేయడం లేదు?
- వరంగల్ జిల్లా రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష?
- కృష్ణా, గోదావరి నీళ్లను గురువు చంద్రబాబుకు ధారాదత్తం చేస్తున్నావా?
- అప్పుడైనా, ఇప్పుడైనా కాంగ్రెస్ తెలంగాణ రైతుల పాలిట శాపమే
- బడ్జెట్ లో చెప్పిన 12లక్షల ఎకరాల ఆయకట్టు లక్ష్యం ఏమైంది?
- రెండున్నరేండ్ల పాలనలో తట్టెడు మట్టి తీసింది లేదు
- లీకులు తప్ప, రైతు భరోసా ఇవ్వడం లేదు?
- యాసంగికి బోనస్ ఇస్తారా ఇవ్వరా? సమాధానం చెప్పాలె
- తక్షణమే అన్ని దేవాదుల మోటార్లు నడపాలి
- మూడున్నర లక్షల ఎకరాలకు నీళ్లు అందించాలని బిఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.



వరంగల్, నేటిధాత్రి:
దేవాదుల ప్రాజెక్టులో భాగమైన దేవన్నపేట పంప్ హౌజ్ ను పరిశీలించిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. పంప్ హౌజ్‌లో ఉన్న మూడు మోటార్లు పూర్తిగా ఆఫ్‌లో ఉన్నాయని తెలిపారు. గోదావరిలో సమ్మక్క సాగర్ వద్ద 16 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పటికీ రైతులకు నీరు

04లో

## రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు

హైదరాబాద్, నేటిధాత్రి:
రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్



04లో

చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్

## పబ్జీ ఆడే జగన్‌కు క్రికెట్ గురించి ఏం తెలుసు

హోంమంత్రి అనిత ఘాటు వ్యాఖ్యలు



అమరావతి, నేటిధాత్రి:
ఏపీ హోం మంత్రి అనిత అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు.

12లో

## బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

10కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్



ముంబై, నేటిధాత్రి:
బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్

04లో



- కంప్యూటింగ్ పరకరాలకు క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన
- డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా దృష్టి
- స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి పారిశ్రామిక క్లస్టర్లు
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్
- 2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

# ప్రపంచమంతా మాట్లాడుతుంది

## భవిష్యత్‌లో అమరావతి క్వాంటమ్‌పై చర్చిస్తారు

- పలు సంస్థలతో ఎంఓయూలు కుదుర్చుకున్న ఏపీ ప్రభుత్వం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచమంతా మాట్లాడే రోజు సమీప భవిష్యత్‌లో వస్తుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకోసిస్టమ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడిటెక్ పార్క్‌లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని వివరించారు. ఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. ప్రపంచ క్వాంటమ్ - ఏఐ రంగాలకు చెందిన దిగ్గజ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐబీఎం సహా వివిధ ప్రముఖ సంస్థలతో సీఎం చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా తమ ప్రభుత్వం దృష్టి సారిస్తోందని చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఏపీలో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, మెడ్‌టెక్ పార్క్ లాంటి ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులను ఆకర్షించటంతో పాటు.. క్వాంటం ఎకో సిస్టంను తీర్చిదిద్దుతున్నామని వివరించారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహిస్తున్న కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అంశంపై జరుగుతున్న రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌కు సీఎం చంద్రబాబు హాజరై.. తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్‌లో కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి పాల్గొన్నారు. సమీప భవిష్యత్‌లో అమరావతి క్వాంటం వ్యాలీ గురించి ప్రపంచం అంతా మాట్లాడే రోజు వస్తుందని చెప్పుకొచ్చారు. గూగుల్ లాంటి సంస్థల రాకతో ఏపీలోని విశాఖపట్నం ఏఐ డేటా హబ్‌గా మారుతుందని తెలిపారు. ప్రపంచానికి క్వాంటం కంప్యూటింగ్‌కు సంబంధించిన పరికరాలను కూడా తయారు చేసేలా క్వాంటం ఎకో సిస్టం రూపకల్పన చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలన్న ఆకాంక్షతో ప్రధాని నరేంద్రమోదీ పనిచేస్తున్నారని.. దేశం దాన్ని సాధించి తీరుతుందని అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అద్భుతాలను సాధిస్తుందనే విశ్వాసం తమకు ఉందని చెప్పుకొచ్చారు. పౌరులందరికీ ప్రయోజనం కలిగేలా సావరిన్ ఏఐని వినియోగించేందుకు ప్రభుత్వ పరంగా ప్రయత్నం చేస్తున్నామని వివరించారు. డీప్ టెక్నాలజీ రంగంలో మరింత ముందుకెళ్లేలా ఏపీ దృష్టి సారిస్తోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీలో క్వాంటమ్ - ఏఐ రంగాల్లో నైపుణ్యాభి వృద్ధి, మౌలిక వసతుల అభివృద్ధి కల్పించే దిశగా ఏడు ఒప్పందాలు కుదుర్చుకుంది సర్కార్. ఏపీని క్వాంటమ్ - ఏఐ హబ్‌గా తీర్చిదిద్దడం... అమరావతిలోని క్వాంటమ్ వ్యాలీకి జాతీయ, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చేలా ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. భవిష్యత్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా విద్యార్థులు, యువతకు ఏఐ - క్వాంటమ్ రంగాల్లో శిక్షణ, ప్రభుత్వ శాఖల్లో ఏఐ - క్వాంటమ్ వినియోగం, టెక్నాలజీ ద్వారా ప్రజలకు సేవలను సులభతరం చేయడం వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. క్వాంటమ్, ఏఐలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు యూనైటెడ్ నేషన్స్ ఇంటర్నేషనల్ కంప్యూటింగ్ సెంటర్ తో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ఈ ఏడాది చివరి నాటికి ఏఐ క్వాంటమ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేసేలా కార్యాచరణ. ఏఐ - క్వాంటమ్ డిజిటల్ ఎంబసీగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను తీర్చిదిద్దేలా ప్రణాళికలు. రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన ఒప్పందం కార్యక్రమానికి యూఎన్ఐసీసీ డైరెక్టర్ సమీర్ చౌహాన్ సహా ఆ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు.

# డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురి అరెస్ట్



సంగారెడ్డి, నేటిధాత్రి:

సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రగ్స్ తరలిస్తున్న ముగ్గురిని ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ తరలిస్తున్నారనే సమాచారం మేరకు మాదాపూర్ ఎస్‌వోటీ పోలీసులు అమీన్‌పూర్‌లోని ఓ మార్బుల్ షాపుపై దాడి చేశారు. నిందితుల వద్ద అక్రమంగా నిల్వవున్న 2.7 కిలోల డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసి డ్రగ్స్ పెడలర్స్ తో పాటు డ్రగ్స్‌ను అమీన్ పూర్ పోలీసులకు అప్పగించారు. రాజస్థాన్‌కు చెందిన మరొక వ్యక్తి పరారీలో ఉన్నాడని నిందితుడిని త్వరలో పట్టుకుంటామన్నారు. ఎవరైనా డ్రగ్స్ కొనుగోలు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.

# డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో తాత్సారం

- ఏపీ పోలీస్ అధికారుల తీరుపై మండిపడ్డ సుప్రీం
- నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ఆదేశం



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

వైకాపా ఎమ్మెల్సీ అనంతబాబు డ్రైవర్ సుబ్రమణ్యం హత్య కేసులో జరుగుతన్న జాప్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సమగ్ర దర్యాప్తు చేస్తారా లేక..కేసును సిబిఐకి అప్పగించమంటారా అని నిలదీసింది. ఈ కేసులో దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం ఈకేసును విచారించింది. నవంబర్ 18లోపు విచారణ పూర్తి చేయాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. ఆనాడు ఎమ్మెల్సీ అనంతబాబుతో పోలీసులు కుమ్మక్కయ్యారని సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. డిఫాల్ట్ బెయిల్ వచ్చేలోగా ఛార్జిషీట్ దాఖలు చేశారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. అప్పట్లో తప్పుచేసిన పోలీసులపై ప్రస్తుత ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించింది. డీజీపీ, ఎస్పీలు ఏం చేస్తున్నారని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం నిలదీసింది. కేసు ట్రయల్ కోసం హైకోర్టు సీనియర్ న్యాయాధికారిని నియమించాలని ఆదేశించింది. రోజువారీ విచారణ జరిగిలా చూడాలని పేర్కొంది. మార్చి 31లోపు ప్రత్యేక జ్యుడిషియల్ అధికారిని నియమించాలని హైకోర్టుకు సూచించింది. హైకోర్టు ఈ కేసులో జోక్యం చేసుకుని అడ్డంకులు సృష్టించవద్దని పేర్కొంది. నిందితుడితో పోలీసులు ఇప్పటికీ చెట్టాపట్టాలు వేసుకుని తిరుగుతున్నట్లుందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. తదుపరి దర్యాప్తు చేయడం రాకపోతే సీబీఐకి కేసును అప్పగించాల్సి వస్తుందని సీజేఐ హెచ్చరించారు.

# మండలిలో వైసిపి మహాపచారం



అమరావతి, నేటిధాత్రి:

ఏపీ శాసనమండలిలో వైకాపా సభ్యులు చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోలను ప్రదర్శించడాన్ని కూటమి సభ్యులు తీవ్రంగా ఖండించారు. ఛైర్మన్ ఛాంబర్ వద్ద మంత్రి లోకేశ్ నేతృత్వంలో ఎన్డీఏ సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. వైకాపా చేసిన మహాపచారంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, అనిత, గుమ్మడి సంధ్యారాణి, సవిత, గొట్టిపాటి రవి, రామానాయుడు, కొల్లు రవీంద్ర, కూటమి ఎమ్మెల్సీలు నిరసనలో పాల్గొన్నారు. హిందు మతాన్ని అవమానించారని ఛైర్మన్‌కు మంత్రులు తెలిపారు. ఇలాంటి చర్యను ఛైర్మన్ ఎలా అంగీకరిస్తారని నిలదీశారు. వైకాపా చేసింది తప్పేనని మండలి ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. వైకాపా సభ్యులను పిలిచి మాట్లాడతానని ఛైర్మన్ తెలిపారు. బహిరంగ క్షమాపణలు చెప్పించి లెంపలేసుకునేలా చేయాలని కూటమి సభ్యులు డిమాండ్ చేశారు. చట్టసభ సాక్షిగా వైకాపా సభ్యులు హిందువుల మనోభావాలు దెబ్బతీశారని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. హిందూ మతాన్ని రెచ్చగొట్టేలా వైకాపా ప్రవర్తించిందని మండిపడ్డారు. హద్దులు దాటి ప్రవర్తించి దేవదేవుడు పట్ల మహాపచారానికి పాల్పడ్డారని విమర్శించారు. ప్రతిపక్ష ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరు ఎంతో కలచివేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడిని రాజకీయాల్లోకి లాగటం తగదన్నారు. సంయమనం పాటించే కొద్దీ రెచ్చగొడుతున్నారని.. హిందువుల పట్ల వైకాపా విధానం ఇదేనా అని నిలదీశారు. వెంకటేశ్వర స్వామి పట్ల తమ పార్టీ విధానం ఇదేనని జగన్ చెప్తున్నారా..? అని ప్రశ్నించారు. హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పేవరకు విషయాన్ని వదిలిపెట్టమని హెచ్చరించారు. జగన్ డైరెక్షన్‌లోనే వైకాపా ఎమ్మెల్సీలు స్వామి వారిని తీవ్రంగా అవమానించారని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ మండిపడ్డారు. జనసేన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తోందన్నారు. వెంకటేశ్వరస్వామి చిత్ర పటాన్ని నిర్లక్ష్యంగా విసిరేయడం తేలిగ్గా తీసుకునే విషయం కాదని ధ్వజమెత్తారు. జాతి క్షమించరాని నేరానికి వైకాపా సభ్యులు, జగన్ పాల్పడ్డారని భాజపా ఎమ్మెల్సీ సోము వీర్రాజు దుయ్యబట్టారు. సభ వాయిదా పడగానే వెంకటేశ్వరస్వామి చిత్రపటాలను ప్లకార్డులతో పాటు విసిరేసి వెళ్లారని ఆయన ఆరోపించారు. భారతజాతికి జగన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. వెంకటేశ్వరస్వామి అంటే ఇంత చులకన భావమేంటని మండిపడ్డారు.

# బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు



ముంబై, నేటిధాత్రి:

బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు వచ్చినట్లు తెలుస్తోంది. అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాయిస్ నోట్ రూపంలో బెదిరింపు వచ్చిందని ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఈ కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. క్రైం బ్రాంచ్ నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. నెంబర్ ఎక్కడిదో కనుక్కొనేందుకు అమెరికా భద్రతా సిబ్బందితో పోలీసులు టచ్‌లో ఉన్నారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించే పనిలోపడ్డారు. సాంకేతిక ఆధారాల కోసం అధికారులు వెతుకుతున్నారు. కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆనవాళ్లను పరిశీలిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌కు భద్రతను పెంచనున్నారు. గతంలో కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ గ్యాంగ్ అనేక మంది సెలబ్రిటీలను బెదిరించిన దాఖాలు ఉన్నాయి.

# రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు



హైదరాబాద్, నేటిధాత్రి:

రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

# వరంగల్ రైతులపై కాంగ్రెస్ కక్ష

## ఏపీకి నీళ్లు వదిలేందుకే దేవాదుల మోటార్లు బంద్ పెట్టారా?

### మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



బిఆర్ఎస్ డిమాండ్లు

- తక్షణమే దేవాదుల మోటార్లు ప్రారంభించాలి
- మూడున్నర లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలి
- యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలి
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



వరంగల్, నేటిధాత్రి:

దేవాదుల ప్రాజెక్టులో భాగమైన దేవన్నపేట పంప్ హౌజ్‌ను పరిశీలించిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

పంప్ హౌజ్‌లో ఉన్న మూడు మోటార్లు పూర్తిగా ఆఫ్‌లో ఉన్నాయని తెలిపారు.

గోదావరిలో సమ్మక్క సాగర్ వద్ద 16 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్నప్పటికీ రైతులకు నీరు ఇవ్వడం లేదన్నారు.

గత 10 రోజులుగా నీటి లిఫ్ట్ పూర్తిగా ఆగిపోయిందని చెప్పారు.

### "60 వేల ఎకరాల్లో పంట ఎండిపోయింది"

గత సంవత్సరం మోటార్లు ఆన్ చేయకపోవడంతో 60 వేల ఎకరాల్లో పంటలు ఎండిపోయాయని హరీశ్ రావు ఆరోపించారు.

జనగాం, పాలకుర్తి, స్టేషన్ ఘన్ పూర్ ప్రాంతాలకు నీరు అందడం లేదన్నారు.

రిపేర్, సాఫ్ట్‌వేర్ సమస్యల పేరుతో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు.

### "బిఆర్ఎస్ 99% పనులు పూర్తి చేసింది"

దేవాదుల ఫేజ్-3లో 49.5 కిమీ టన్నెల్ నిర్మాణం పూర్తి చేశాం

155 మీటర్ల లోతైన పంప్ హౌజ్ నిర్మించాం

25 టీఎంసీలను 60 టీఎంసీలకు పెంచాం

47 వేల ఎకరాల ఆయకట్టును 3.17 లక్షల ఎకరాలకు పెంచాం

రెండున్నరేళ్లలో కాంగ్రెస్ ఒక్క ఎకరాకు కొత్తగా నీళ్లు ఇవ్వలేదన్నారు.

"ఏపీకి నీళ్లు వదులుతున్నారా?"

తెలంగాణ హక్కుల్ని కాపాడడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గోదావరి, కృష్ణా నీళ్ల వినియోగంలో నిర్లక్ష్యం వల్ల రైతులకు నష్టం జరుగుతోందన్నారు.

### "రైతు బంధు, బోనస్ ఎప్పుడు?"

రైతు బంధు తేదీలపై ప్రభుత్వం మాట మార్చుతోందని అన్నారు. యాసంగి బోనస్ పై వెంటనే ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

# జీవన్ రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

### కాంగ్రెస్ అధిష్ఠానానికి జగ్గారెడ్డి వినతి



హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ లజీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు. జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

# వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి




విశాఖపట్టణం, నేటిధాత్రి:

రెండు వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో చీపురుపల్లి మండలం చొక్కారపాలెం గ్రామానికి చెందిన బొల్లు పైడిరాజు మృతి చెందాడు. రొయ్య పిల్లలను తీసుకురావడం కోసం బొల్లు పైడిరాజు (35) సరకు రవాణా వాహనంలో కాకినాడ జిల్లా వేమవరం వెళ్లారు. అక్కడ సరకు ఎక్కించుకొని తిరుగుముఖం పట్టారు. శుక్రవారం వేకువజామున అనకాపల్లి జిల్లా నక్కపల్లి టోల్ ప్లాజా సమీపంలో వాహన టైర్లలో గాలిని చెక్ చేయడానికి ఆపారు. వాహన చోదకుడు పైడిరాజు గాలిని చెక్ చేస్తుండగా వెనక నుంచి వచ్చిన బొలోరో వాహనం ఢీ కొట్టింది. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అంబులెన్సులో నక్కపల్లి ఆసుపత్రికి తీసుకువెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఆసుపత్రికి అంబులెన్సులో తరలిస్తుండగా మార్గమధ్యంలో పైడిరాజు మృతి చెందాడు. మృతునికి భార్య, ఓ కుమార్తె,ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇకపోతే పోలవరం జిల్లా రాజవొమ్మంగి మండలం జడ్డంగి శివారున కారు బోల్తా పడిన ఘటనలో మహిళ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొండపల్లికి చెందిన బీరబోయిన వరప్రసాద్, భార్య సీతారత్నం దంపతులు మరో ముగ్గురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో గురువారం అన్నవరంలో జరిగిన వివాహ వేడుకకు వెళ్లారు. తిరిగి వస్తుండగా శుక్రవారం ఉదయం జడ్డంగి శివారున కారు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో సీతారత్నం (32) మృతిచెందగా మిగిలిన వారికి గాయాలయ్యాయి. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గాయపడిన వారు జడ్డంగి పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు.

# కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డికి అస్వస్థత



### హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది. ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

హైదరాబాద్, నేటిధాత్రి:

స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెళి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# చెప్పులు, షూస్‌తో వెళ్లారు..చూడండి

- అయితే సవాల్‌కు కట్టుబడి రాజీనామా చేయండి
- వైసిపి ఎమ్మెల్సీలకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి సవాల్




అమరావతి, నేటిధాత్రి:

ఏపీ శాసనమండలిలో వైసీపీ సభ్యులు వేంకటేశ్వరుడి ఫొటోలు, ప్లకార్డులతో నిరసనకు దిగడం ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. చెప్పులు, బూట్లతో దేవుడిని అవమానించారంటూ కూటమి సభ్యులు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే చెప్పులు, బూట్లు వేసుకుని దేవుడి ఫొటోతో తాము సభలోకి వెళ్లినట్లు ఒక్క ఫోటో, వీడియో చూపించినా ఎమ్మెల్సీగా రాజీనామా చేస్తానంటూ వైసీపీ ఎమ్మెల్సీ మాధవరావు సవాల్ విసిరారు. ఈ ఛాలెంజ్‌పై వెంటనే స్పందించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణి.. వైసీపీ సభ్యులు మండలిలో చెప్పులతో ఉన్న వీడియోను బయటపెట్టారు. ఎమ్మెల్సీగా రాజీనామా చేయాలని మాధవరావును మంత్రి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గుమ్మడి సంధ్యారాణి మాట్లాడుతూ.. వేంకటేశ్వరస్వామి ఫొటోలను.. ప్లకార్డుల తరహాలో వాడటం దుర్మార్గమని మండిపడ్డారు. స్వామి వారి ఫొటోను ఒకరు తలకిందులుగా పట్టుకున్నారని.. ఇంకొకరు నిరసన అవ్వగానే టేబుల్‌పై పడేశారని విమర్శించారు. దేనికోసం డిమాండ్ చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి అంటూ మంత్రి వ్యాఖ్యానించారు. వికృత చేష్టలతో స్వామి వారిని అవమానించిన తీరు.. మనసును కలచివేసేలా ఉందన్నారు. దేవుడి పట్ల భయం - భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారని మంత్రి మండిపడ్డారు. పాలు లేకుండా నెయ్యి తయారు చేసిన తమ నాయకుడికి సన్మానం చేయాల్సింది పోయి.. నిందిస్తారా అంటూ వైసీపీ నేతలు మైండ్ లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. 5 కోట్ల మంది ప్రజలకు జగన్, వైసీపీ నేతలు క్షమాపణలు చెప్పి తీరాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి డిమాండ్ చేశారు.

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం



- మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ
- ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి
- హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం
- ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి
- ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సీఎం రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్సిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చు కోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు. స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

## ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి క్రీడా పోటీలు









**వరంగల్ జిల్లా , నేటిధాత్రి:**

కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ వరంగల్ ఓ సిటీ క్రీడా ప్రాంగణంలోలిబి వరంగల్ జిల్లా యువజన మరియు క్రీడల మంత్రిత్వ శాఖ అధికారి అనిల్ మరియు స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొల్లం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించడం జరిగింది

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి డి వై ఎస్ ఓ అనిల్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బొల్లం రమేష్ మాట్లాడుతూ. క్రీడల పట్ల అవగాహన కలిగి ఉండడం వల్ల మానసిక ఉల్లాసం మరియు శారీరక ఉత్సాహం కలుగుతుంది అని వారు చెబుతూ వర్ధన్నపేట , సంగెం, నర్సంపేట,పర్వతగిరి బ్లాక్ లో గెలుపొందిన క్రిడాకారులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు స్వాగతం పలుకుతూ మీరందరూ కూడా బ్లాక్ స్థాయిలో ఏ విధంగా అయితే అర్హత సాధించి జిల్లాస్థాయి వరకు వచ్చారు అదేవిధంగా జిల్లాస్థాయిలో కూడా మీరందరూ అర్హత సాధించి పై స్థాయి క్రీడా పోటీలకు అర్హత సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని వారు తెలపడం జరిగింది.

ఈ కార్యక్రమంలో స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ వన్ ఏవో శ్రీనివాస్ మరియు ప్రోగ్రాం కోఆర్డినేటర్ నవీన్ యాదవ్ మరియు మేరా యువభారత్ వాలంటరీ సురేష్ పిడి సుభద్ర వీటిలో జోష్ణ మరియు రంజిత్ మరియు ఇతర బ్లాక్ ల నుంచి వచ్చినటువంటి క్రీడాకారులు పాల్గొనడం జరిగింది.

## డాక్టరేట్ అందుకున్న కిన్నెర మొగులయ్యకు సన్మానం

అరుదైన కళాకారుడికి అభినందనలు

: వనస్థలిపురం ఇన్స్పెక్టర్ మహేశ్



నేటిధాత్రి , ఎల్ బినగర్:

'తెలంగాణ సంస్కృతిలో అరుదైన కళగా పేరొందిన 12 మెట్ల కిన్నెర గానాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప కళాకారుడు పద్మశ్రీ దర్శనం మొగులయ్య' అని వనస్థలిపురం పోలీస్ ఇన్స్పెక్టర్ టి. మహేశ్ అన్నారు. అంతరించి పోతున్న కళను తన ప్రదర్శనల ద్వారా వెలుగులోకి తెచ్చిన మొగులయ్యకు ఇటీవల చెన్నైలోని 'గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ' గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం వనస్థలిపురం పీఎస్కు వచ్చి ఇన్స్పెక్టర్ మహేశ్ను మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐ మొగులయ్యను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కళారంగంలో వారి కృషి రాష్ట్రానికి , దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చిందని ఇన్స్పెక్టర్ టి. మహేశ్ ప్రశంసించారు.

## ఏసీబీ వలలో మంథని సబ్‌రిజిస్ట్రార్

- భూమి రిజిస్ట్రేషన్‌కు రూ. 16,500 లంచం డిమాండ్
- డాక్యుమెంట్ రైటర్ ద్వారా వసూళ్లు
- రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు

కరీంనగర్, నేటిధాత్రి:

ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి ఎలా రాజ్యమేలుతోందో బయటపెట్టిన ఘటన పెద్దపల్లి జిల్లాలో వెలుగులోకి వచ్చింది. భూమి రిజిస్ట్రేషన్‌కు లంచం ఇవ్వకపోతే పని జరగదన్నట్టుగా వ్యవహరిస్తూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్న మంథని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి వ్యవహారం బహిర్గతమైంది. ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల మేరకు ఫిర్యాదుదారుడు కొనుగోలు చేసిన భూమి రిజిస్ట్రేషన్‌కు అనుకూలంగా పని చేయడానికి మంథని సబ్‌రిజిస్ట్రార్ కాసర్ల రాజేందర్ రూ. 16,500 లంచం డిమాండ్ చేశాడు. ఈ లంచాన్ని ప్రైవేట్ డాక్యుమెంట్ రైటర్ రషీద్ ద్వారా స్వీకరిస్తుండగా ఏసీబీ కరీంనగర్ యూనిట్ అధికారులు ఆకస్మికంగా దాడి చేసి రెడ్ హ్యాండడ్ గా పట్టుకున్నారు. నిందితుల వద్ద నుంచి లంచం మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అధికార బాధ్యతలను పక్కనబెట్టి అనుచిత లాభం కోసం విధులను అక్రమంగా నిర్వహించినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని ఈ వ్యవహారంలో సబ్‌రిజిస్ట్రార్ కాసర్ల రాజేందర్‌తో పాటు డాక్యుమెంట్ రైటర్ రషీద్‌ను అరెస్ట్ చేసి కరీంనగర్ ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల రీత్యా గోప్యంగా ఉంచినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు ప్రజలకు సూచించారు.

## కోటంచ దేవాలయ కమిటీడైరెక్టర్ కు సన్మానం.



చిట్యాల నేటిధాత్రి:

రేగొండ మండలంలోనికోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయ ఆలయ కమిటీ డైరెక్టర్ గా దొడ్డి కిష్టయ్యనిలి నియమించినందున చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగినది . ఈ కార్యక్రమంలో ఒడితల సర్పంచ్ బండి భగవాన్ ,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమరయ్య, పట్టెం శంకర్ ,యూత్ కాంగ్రెస్ నాయకులు బొమ్మ కిరణ్, మేకల రాజన్న,నాయకులు రాజు, నైన్ పాక గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ , డైరెక్టర్ రవన్న తదితరులు పాల్గొన్నారు.

## మహా సంప్రోక్షణ పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి రేణుకా రెడ్డి



పలమనేరు(నేటిధాత్రి:

పలమనేరు శ్రీ భూనీల కళ్యాణ వెంకటరమణ స్వామి దేవస్థాన మహా సంప్రోక్షణ పూజల్లో పలమనేర్ శాసనసభ్యులు అమరనాథ్ రెడ్డి సతీమణి శ్రీమతి రేణుకా రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగిన నూతన విమాన గోపుర రాజగోపుర మహా కుంభాభిషేక మరియు స్వామి వారి నవీకరణ జీర్ణోద్ధారణ, అష్ట బంధన పూజల్లో ఆమె పాల్గొన్నారు. స్వామి వారి దర్శన అనంతరం ఆలయ కమిటీ మరియు అర్చకులు ఆమెకు తీర్థ ప్రసాదాలను అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఈ పూజల్లో బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్. వి. బాలాజీ, సత్యప్రకాష్ తదితరులున్నారు.

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం




- పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం
- వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం
- హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

## పెన్షన్ పథకాన్ని మెకానిక్ సద్వినియోగం చేసుకోవాలి.


కార్మిక శాఖ జిల్లా ఉప కార్మిక కమిషనర్ చిన్నలాలెప్ప...



తిరుపతి, నేటిధాత్రి:

శ్రమ యోగి మందన్ పెన్షన్ పథకాన్ని మెకానిక్ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ సమావేశంలో అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో ఉప కార్మిక శాఖ కమిషనర్ ర్ చిన్న లాలెప్ప తెలిపారు. అసంఘటితరంగ కార్మికులు కోసం భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రమయోగి మాన్ ధన్ పెన్షన్ పథకాన్ని మెకానిక్ కార్మికులందరూ సద్వినియోగం చేసుకోవాలని కార్మిక శాఖ జిల్లా ఉప కార్మిక కమిషనర్ చిన్నలాలెప్ప పేర్కొన్నారు. తిరుపతిలోని గాంధీ ట్రస్ట్ భవనంలో నిర్వహించిన తిరుపతి మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ నెలవారీ సమావేశానికి ఉప కార్మిక కమిషనర్ చిన్నలాలెప్ప ముఖ్యఅతిథి విచ్చేసి మెకానికులను ఉద్దేశించి ప్రసంగించారు. 18 నుంచి 40 సంవత్సరాలలోపు ఉన్న వారు ఈ పథకంలో చేరటానికి అర్హులని తెలిపారు. లబ్దిదారుడు నెలకు రూ. 55 నుంచి రూ. 200 వరకు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుందని, 60 సంవత్సరాలు దాటిన తర్వాత నెలవారీ భరోసా పెన్షన్ రూ. 3000 లభిస్తుందన్నారు. మెకానికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు ప్రవీణ్ కుమార్, రంగనాథ్, హేమాచారి, ఫారెస్ట్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ నైనారు శ్రీనివాసులు, తిరుపతి మోటార్ సైకిల్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి, కార్యదర్శి గురునాథ్ ఆచారి, ఉపాధ్యక్షుడు వి. ప్రభు, గౌరవాధ్యక్షుడు టి. జలంధర్, ప్రధాన కార్యదర్శి పి. లక్ష్మణరావు, సంయుక్త కార్యదర్శి పి. తేజరెడ్డి, కమిటీ ఇన్చార్జి ఎం. కేశవ ఆచారి, ఎలక్ట్రికల్ ఇన్చార్జి విక్కీ, మణికంఠ, కుపేంద్ర, సభ్యులు నాగరాజు, మురగ, తరుణ్, కె. మురగ, పాపయ్య, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు హాజరై ఆశీర్వదించిన.. బీఆర్ఎస్ నాయకులు.



చిట్యాల, నేటిధాత్రి :

చిట్యాలమండలం కేంద్రంలో ని మార్కెట్ యార్డులో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల రమేష్ ద్వితీయ కూతురు హారిక-వినయ్ దంపతులు, చిట్యాల మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు, 6వ వార్డు సభ్యుడు, చెర్ల చందు కూతురు రూప-రాజపాల్ దంపతులను బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండలాధ్యక్షుడు అల్లం రవీందర్ నేతృత్వంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్, పార్టీ మండల ప్రధానకార్యదర్శి మడికొండ రవీందర్ రావు, బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ తౌటం నవీన్, మాజీ మార్కెట్ డైరెక్టర్లు దామెర రాజు, చిలుముల రమణాచారి, సీనియర్ నాయకులు పెరుమాండ్ల రవీందర్ గౌడ్, చేరి రవీందర్, మేడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన నిర్మాణ రేణుకా ఎల్లమ్మ దేవస్థానం

జహీరాబాద్, నేటిధాత్రి:

జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండల బోరేగౌ గ్రామంలో నూతన నిర్మాణ జరుపుకున్న శ్రీ రేణుకా ఎల్లమ్మ.. దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన ఆలయ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ నాగేందర్ పటేల్ హాజరయ్యారు. ఆలయ కమిటీ నిర్వాహకులు ముఖ్య అతిథులను ఆహ్వానించి అమ్మ వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నాలుగు రోజులుగా ఘనంగా పూజలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం అమ్మవారి కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భక్తులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పుస్తకాలు కొనుగోలు చేయాలి

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు గౌడ్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు, 2026- 2027 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన బడ్జెట్ సర్వసభ్య సమావేశము జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సర్వసభ్య సమావేశంలో 2026 -2027 ఆర్థిక సంవత్సరంకు సంబంధించిన బడ్జెట్ అంచనాలు సంచాలకులు, పౌర గ్రంథాలయ శాఖ తెలంగాణ హైదరాబాద్ వారికి ప్రతిపాదనలు పంపుటకు అనుమతించారు, ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ జిల్లాలోని గ్రంథాలయాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయుటకు నూతన పుస్తకంలు కొనుగోలు చేయుటకు ప్రాముఖ్యత చూపాలని అన్నారు జిల్లాలోని గ్రామ పంచాయతీ ల నుండి రావలసిన గ్రంథాలయ పన్నును జిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లికి జమ చేయాలని జిల్లా పంచాయతీ ఆధికారులను కోరినారు, గ్రంథాలయ పన్ను సకాలంలో చెల్లించినట్లయితే పాఠకులకు మెరుగైన సేవలను అందించుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి శ్రీమతి టి.శ్రీలత, విద్యాశాఖ నుండి కృష్ణమోహన్ జిల్లా పంచాయతీ శాఖ నుండి మోహన్ జిల్లా పౌర సంబంధ సమాచార శాఖ నుండి రంజిత్ గ్రంథాలయ సిబ్బంది టీ. చంద్రమౌళి పాల్గొన్నారు

# రామాయంపేట బైపాస్‌కు భూములు... రైతులకు న్యాయం ఎక్కడ

▶▶2013 చట్టం ప్రకారం మార్కెట్ రేటు పరిహారం ఇవ్వాలి -- బీజేపీ డిమాండ్.. ▶▶స్పందించని ఎమ్మెల్యే, నిలిచిపోయిన పనులు. ఆందోళనకు సిద్ధమని హెచ్చరిక..



**రామాయంపేట, నేటిధాత్రి:** మెదక్ నుంచి ఎల్కతుర్తి వరకు రామాయంపేట మీదుగా జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసి పనులు వేగంగా సాగుతున్నాయి. రామాయంపేట పట్టణానికి సంబంధించిన బైపాస్ రోడ్డును పట్టణం బయటుగా నిర్మించేందుకు సర్వేలు పూర్తయ్యాయి. అయితే ఈ బైపాస్ నిర్మాణం కారణంగా అనేక మంది రైతులు సాగు భూములు కోల్పోతున్నారు. సరైన పరిహారం చెల్లించకపోవడంతో పనులు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది.రైతుల సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా స్పష్టమైన హామీ రాకపోవడంపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు."కేంద్రం రోడ్డు వేస్తుంది... భూములకు పరిహారం రాష్ట్రం చెల్లించాలి"జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. కానీ రహదారికి అవసరమైన భూముల సమీకరణ, రైతులకు పరిహారం చెల్లించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు.2013లో అమలులోకి వచ్చిన భూ స్వాధీనం చట్టం ప్రకారం (Right to Fair Compensation and Transparency in Land Acquisition Act, 2013) సెక్షన్ 26 కింద భూములు కోల్పోయే రైతులకు మార్కెట్ రేటు ప్రకారం 100 శాతం పరిహారం చెల్లించి మాత్రమే భూములు స్వాధీనం చేసుకోవాలి. ఈ అంశంపై సుప్రీంకోర్టు కూడా పలు సందర్భాల్లో రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. అయినప్పటికీ అధికార యంత్రాంగాన్ని ఉపయోగించి రైతులపై ఒత్తిడి తెచ్చి భూములు తీసుకోవాలని ప్రయత్నించడం దారుణమని విమర్శించారు.ఎమ్మెల్యే రోహిత్‌రావు స్పందించాలంటూ డిమాండ్ స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెంటనే స్పందించి కలెక్టర్‌తో, సంబంధిత మంత్రులతో, ముఖ్యమంత్రితో చర్చించి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు."నేషనల్ హైవే కాబట్టి మాకు సంబంధం లేదనడం తప్పించుకోవడమే. భూముల సమీకరణ రాష్ట్ర బాధ్యత. రైతులకు న్యాయం చేయించడంలో ఎమ్మెల్యే విఫలమయ్యారు" అని తీవ్రంగా విమర్శించారు.సంవత్సరం రోజులుగా బైపాస్ వ్యవహారం నడుస్తున్నా పరిహారం సమస్య పరిష్కారం కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. రైతులు నెత్తినూరు మొత్తుకున్నా అధికార యంత్రాంగం స్పందించకపోవడం సిగ్గుచేటు అని అన్నారు."మార్కెట్ రేటు వస్తేనే భూములు" -- రైతులకు పిలుపు"మార్కెట్ రేటు ప్రకారం పూర్తి నష్టపరిహారం చెల్లిస్తేనే బైపాస్‌కు అంగీకరిద్దాం. లేనిపక్షంలో అడ్డుకుందాం" అంటూ రైతులకు బీజేపీ పిలుపునిచ్చింది.రామాయంపేట ప్రజలను రోడ్డుమీదకు తీసుకువచ్చి ఉద్యమం చేపట్టడానికి వెనుకాడమని హెచ్చరించింది."మా రైతులు పేదవారు. వారి జీవనాధారం వ్యవసాయ భూములే. అభివృద్ధికి మేము వ్యతిరేకం కాదు. కానీ రైతు కష్టానికి న్యాయం జరగాలి. 2013 చట్టం ప్రకారం సెక్షన్ 26 కింద వెంటనే మార్కెట్ రేటు పరిహారం ఇవ్వాలి. న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు" అని బీజేపీ స్పష్టం చేసింది.రామాయంపేట బైపాస్ వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా వేడెక్కింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతుల ఆందోళనకు పరిష్కారం చూపకపోతే ఉద్యమం మరింత ఉధృతం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి.

# శివాజీ మహారాజ్ జంక్షన్ గా నామకరణం చేయాలని భారీ ర్యాలీ

## ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

## కదలివచ్చిన వందలాది మంది యువకులు



**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మున్సిపాలిటీ స్థానిక పట్టణంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను స్థానిక యువకులు, దేశభక్తులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో భారీ ఎత్తున బైకులతో ర్యాలీని చేపట్టారు.ఈ ర్యాలీలో వందల మందికి పైగా యువకులు స్వచ్ఛందంగా, అత్యంత ఉత్సాహంగా పాల్గొని 'జై భవానీ.. జై శివాజీ' నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు. స్థానికంగా ఉన్న 'పొట్టి శ్రీరాములు జంక్షన్' కు జాతి గర్వించదగిన హైందవ వీరుడు "ఛత్రపతి శివాజీ మహారాజ్ జంక్షన్" గా నామకరణం చేయాలని ఈ సందర్భంగా యువత మరియు దేశభక్తులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు.హిందూ ధర్మ రక్షణ, దేశభక్తి, మరియు శివాజీ మహారాజ్ ఆదర్శాలను భావితరాలకు అందించాలనే దృఢ సంకల్పంతో, యువత ఎంతో క్రమశిక్షణతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ ఉత్సవ సమితి సభ్యులు, పెద్ద సంఖ్యలో కేసముద్రం యువకులు, మరియు స్థానిక పౌరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ఎస్పీ లను మర్యాదపూర్వకంగా కలిసిన సిరిసిల్ల మున్సిపల్ పాలక వర్గం



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ చక్రపాణి మర్యాదపూర్వకంగా జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ గరీమ అగర్వాల్ ని మరియు జిల్లా ఎస్. పి మహేష్ బి.గితే ని మర్యాదపూర్వకంగా కలిశారు.. అనంతరం జిల్లా కలెక్టర్ నీ శాలువాతో సత్కరించి వినాయక ప్రతిమను అందించడం జరిగింది.వీరి వెంట మున్సిపల్ కమిషనర్ ఖాదీర్ పాష, వైస్ చైర్మన్ సందీప్ మరియు కౌన్సిలర్ సభ్యులు ఉన్నారు..

# రైతు ఆవేదన



**యాదాద్రి, నేటిధాత్రి:** యూరియా ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటానని రైతు ఆవేదనయాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో యాప్ రద్దు చేయాలని రైతులు ఆగ్రహంయాప్ లో బుక్ చేసుకోవాలని అంటున్నారు.. నాకు చదువురాదు ఎలా బుక్ చేసుకోవాలిమాకు యూరియా ఇవ్వకుండా ఒక్క యూరియా బస్తా బయటకు పోయినా ఆత్మహత్య చేసుకుంటానని రైతు ఆవేదన మరియు రైతు బాధ పడుతున్నాడు.

# గుండ్ల పోచమ్మపల్లిలో ముగిసిన సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్




▶▶విజేత జట్లకు నగదు బహుమతుల ప్రదానం చేసిన రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్

**మేడ్చల్, నేటిధాత్రి:** యువత అన్ని రంగాల్లో రానించి దేశానికి పేరు ప్రఖ్యతలు తీసుకువచ్చే యువ శక్తిగా ఎదగాలని ఆ ఉద్దేశం తోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారని రాష్ట్ర బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ శ్రీకాంత్ గౌడ్ అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ గుండ్ల పోచమ్మపల్లి సర్కిల్ పరిధిలో శుక్రవారం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరితంగా జరిగింది. ఫైనల్‌లో విజయం సాధించిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.1,00,000, రన్నరప్ జట్టుకు రెండవ బహుమతిగా రూ.30,000 నగదును డీసీసీఅధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలసి విజేత జట్లకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యువత క్రీడల ద్వారా ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఆర్టిఏ జిల్లా సభ్యుడుజైపాల్ రెడ్డి, మాజీసర్పంచ్ సురేందర్ ముదిరాజ్, స్థానిక నాయకులు, క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో యువత పాల్గొన్నారు.

# పుష్కరిణిలో పడి వ్యక్తి అనుమానస్పద మృతి

▶▶పుష్కరిణిలో వ్యక్తి అనుమానస్పద మృతి... ▶▶వరుస ఘటనలతో ప్రమాదలకు నిలయమైన పుష్కరిణి. ▶▶భక్తుల రక్షణార్థం ఇనుప కంచె ఏర్పాటు చెయ్యాలి



**చేవెళ్ల, నేటిధాత్రి:** చేవెళ్ల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని పుష్కరిణి ప్రమాదలకు నిలయంగా మారింది. అధికారులు సరైన రక్షణ చర్యలు చేపట్టకపోవటం వల్ల భక్తులకు అసౌకర్యం కలుగుతుంది. స్వామి దర్శనానికి వచ్చే చాలా మంది భక్తులు ఇక్కడే కాళ్ళు శుభ్రం చేసుకుని కాస్తిన్ని నీళ్లు నెత్తిన చల్లుకుని వెళ్తుంటారు. అంతటి ప్రాధాన్యమున్న పుష్కరిణి చుట్టూ ఇనుప కంచె ఏర్పాటు చేసినప్పటికి గుండం లోపల లోతు ఎక్కువ ఉండటంతో స్నానానికి దిగి ఎంతోమంది మృత్యువాత పడ్డ ఘటనలు ఎన్నో వెలుగు చూశాయి.

▶▶**భక్తుల రక్షణార్థం ఇనుప కంచె ఏర్పాటు చెయ్యాలి...** ఇదిలా ఉండగా తాజాగా శుక్రవారం అనుమానస్పదంగా పుష్కరిణిలో ఓ వ్యక్తి శవమైతేలిన ఘటన కలకలం రేపింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పుష్కరిణిలో గుర్తు తెలియని వ్యక్తి శవమైతేలాడు . గుర్తు తెలియని వ్యక్తులు కర్రతో కొట్టి హత్య చేసి, మృతదేహాన్ని నీళ్లలో పడవేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. పుష్కరిణిలో వరుస ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ ఎండోమెంట్ ఈవో, దేవాలయ కమిటీ భద్రత చర్యలు చేపట్టకపోవటం విషాదకరం. ఇలాంటి ఘటనలు జరగకుండా పుష్కరిణిలో మెట్లవద్ద లోతుతట్టు ప్రాంతంలో భక్తులు వెళ్లకుండా ఇనుప కంచె ఏర్పాటు చేయాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండపల్లి గ్రామంలో జరుగుతున్న పనులు.





## పలు కార్యక్రమాలను పరిశీలించిన ఏ.పీ.డి .నరసింహులు.....

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలోని మండపల్లి .గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను. పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని తెలిపిన ఏ.పీ.డి.నర్సింలు. ఈ సందర్భంగా . గుండె పల్లి గ్రామంలోని.పిడర్.ఛానల్ కాలువల పూడికతీత పనులను .పరిశీలిస్తూ. కాలువలు.కబ్జాల.గురి కాకుండా .ప్రతి ఒక్క కాల్వల. పనులు. పూర్తి చేయాలని. గ్రామంలో ఉన్న ప్రతి కాలువలను ఉపయోగంలోకి తీసుకురావాలని .దానివలన చెరువులోకి. నీరు .కాలువల ద్వారా .రైతులకు అందుబాటులోకి నీటి కొరత లేకుండా సదుపాయం ఉంటుందని. అలాగే. గ్రామంలో ఉపాధి హామీ పనులు చేపట్టడానికి .పనులు గుర్తించాలని. గ్రామంలో నిర్మిస్తున్న సామూహిక మరుగుదొడ్లను .పరిశీలించి మిగిలిన.పని. త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు.గ్రామంలో ప్రజలకు అభివృద్ధిలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని అభివృద్ధి లోకి తీసుకురావాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. మండేపల్లి గ్రామ సర్పంచ్ గాధగోని సాగర్. ఉపసర్పంచ్ యాస.సందీప్.జడలఆనంద్. సింగం .శశి.కడారి. రామ్.రెడ్డి. ధర్మారెడ్డి.బాల్ రెడ్డి గ్రామ.కార్యదర్శి .మధు. ప్రశాంత్.టెక్నికల్.అసిస్టెంట్. రాజనర్సు. సుష్మ. ఫీల్డ్ అసిస్టెంట్ దేవయ్య. ఉపాధి హామీ కార్మికులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ చైర్మన్ గా మీడిదొడ్డి మాధవి చార్జి



ఫైల్ పైసంతకం పెడుతున్న దృశ్యం

**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో 33 వ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున మున్సిపల్ కౌన్సిలర్ గా పోటీ చేసిన మిడిదొడ్డి మాధవి రమేష్ గెలుపొందారు ఈ సందర్భంగా శుక్రవారం నాడు వనపర్తి మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సమీక్షంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ గా చార్జి తీసుకున్నారు అనంతరం మున్సిపల్ వెంకటేశ్వర్లు ఫైల్ పై సంతకం చేయించారు ఈకార్యక్రమనికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివ సేన రెడ్డి లక్కకుల సతీష్ జిల్లా ఆర్యవైశ్య సంఘము గౌరవ అధ్యక్షులు పూరి బాలరాజు అధ్యక్షులు పెబ్బేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇటుకూరి బుచ్చయ్య శెట్టి నరహరి నరేష్ నుకల నాగరాజు పాలాది సుమన్ తదితరులు పాల్గొన్నారు ఈసందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్ మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ గా నాకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రులకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఎంపీ మల్లు రవి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేగారెడ్డి మున్సిపల్ కౌన్సిల్ ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తామని చెప్పారు వనపర్తి లో రోడ్ల విస్తరణ పెండింగ్ లో ఉన్నదని అదేవిధంగా నూతన డ్రైన్స్ నిర్మాణం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి కృషి చేస్తామని అన్నారు

# సిరిసిల్ల మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తా

## సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్



**సిరిసిల్ల, నేటిధాత్రి:** సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్ ఈ రోజు బాధ్యతలు చేపట్టారు.తనపై నమ్మకంతో గెలిపించినందుకు మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని సిరిసిల్ల మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన పాలకవర్గ సభ్యులు, చైర్పర్సన్ జిందం కళా చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. చైర్పర్సన్ వైస్ చైర్మన్ల తో పాటు పాలకవర్గ సభ్యులను మునిసిపల్ కమిషనర్ తో పాటు అధికారులు, పట్టణ ప్రముఖ రాజకీయ నాయకులు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి, వైస్ చైర్మన్ దార్ల సందీప్ మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆశీస్సులతో మన శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు సహకారంతో 2020 నుండి 25 వరకు కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ గా పదవి నిర్వర్తించగా ఇప్పుడు మరోసారి కూడ కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ పదవిని చేపట్టగలిగాను అన్నారు.పారదర్శక పాలన అందించడమే లక్ష్యంగా పని చేస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు శుభ్రత, తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ లాంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. పట్టణంలో ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే, పాలకవర్గ సభ్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ, కార్యాలయ అధికారులు, సిబ్బందిని సమన్వయ పరుస్తూ పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాదిర్ భాషతో పాటు కార్యాలయ అధికారులు, సిబ్బంది, ప్రముఖ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నూతన చైర్మన్ పదవి బాధ్యతలు స్వీకరణ.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ గా బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, వైస్ చైర్మన్ షాన్ వాజ్ ఖాన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, చైర్మన్ , వైస్ చైర్మన్ లకు శాలువాలు కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చైర్మన్ మాట్లాడుతూ కల్వకుర్తి లోని డ్రైనేజీల సమస్యలను వాటి నుంచి ఇబ్బంది కలిగే సమస్యలను పరిష్కరిస్తానని ఇంకేమైనా ఇబ్బంది కలిగే సమస్యలను ప్రజలు వారి దృష్టికి తీసుకు వెళ్తే వెంబడే పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# వివాహా కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల నాయకులు



**ముత్తారం, నేటిధాత్రి:** ముత్తరం మండలం రామకృష్టపూర్ గ్రామ సర్పంచ్ తాని ప్రభాకర్ కుమారుడు ప్రవీణ్-అక్షయ వివాహానికి వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎక్స్ జడ్పీటీసీ చొప్పరి సదానందం ,ముత్తారాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ , ఎక్స్ జడ్పీటీసీ నాయిని జగన్మోహన్ రావు , మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అరెల్లి కిరణ్ ,పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అయినవోలు మల్లికార్జున స్వామి ఆలయం జాతరలో నాయకుల ఇష్టం, భక్తులకు కష్టం

▶▶జాతర అంటే కేవలం వేడుక కాదు భక్తుల విశ్వాసానికి ప్రతీక. ▶▶శివరాత్రి దాటిన ఇంకా ప్రారంభానికి నోచుకోని మరుగుదొడ్లు

▶▶కాంట్రాక్టు ప్రక్రియ పారదర్శకంగా జరిగిందా ▶▶పనులు ఎందుకు ఆలస్యం అయ్యాయి ▶▶నిధులు పూర్తిగా వినియోగించబడ్డాయా

**అయినవోలు, నేటిధాత్రి:**అయినవోలు మల్లికార్జున స్వామి జాతర అంటే వేలాది మంది భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహానికి ప్రతీక. కానీ ఈసారి జాతర ఏర్పాట్లు భక్తులకు భరోసా కలిగించాల్సింది పోయి, బాధలు మిగిల్చేలా మారాయి. సంక్రాంతికి ముందే పూర్తి కావాల్సిన మరుగుదొడ్ల నిర్మాణం శివరాత్రి దాటినా పూర్తికాకపోవడం బాధాకరం.



**▶▶భక్తుల సౌకర్యాలపై నిర్లక్ష్యం...** జాతర సమయాల్లో లక్షలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుంటారు. ఇంత భారీగా జనసందోహం ఉండే సమయంలో శుభ్రత, మరుగుదొడ్లు, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు అత్యవసరం. కానీ భక్తుల అవసరాలను పట్టించుకోకుండా పనులను మధ్యలో వదిలేయడం పరిపాలనా వైఫల్యమే కాదు, భక్తుల పట్ల అవమానం కూడా.

**▶▶ఉపాధి హామీ పథకం నిధులు అమలు ఎక్కడ...** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో నిర్మించాల్సిన మరుగుదొడ్ల పనులు ఆలయ డైరెక్టర్ స్వయంగా కాంట్రాక్టర్‌గా వ్యవహరించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒకవైపు బాధ్యత వహించాల్సిన నాయకులు, మరోవైపు కాంట్రాక్టర్‌గా వ్యవహరించడం నైతికంగా ప్రశ్నార్థకం. ప్రయోజనాల ఘర్షణ స్పష్టంగా కనిపిస్తోంది.

**▶▶రాజకీయ అండ పనుల తాత్సారం...** పనులు పూర్తి చేయకుండా కాలయాపన జరుగుతున్నా, స్థానిక ఎమ్మెల్యే అండతో వ్యవహారం సాగుతోందనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రజాప్రతినిధులు భక్తుల సమస్యలు పరిష్కరించాల్సింది పోయి, నిర్లక్ష్యాన్ని సమర్థించడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదు.

**▶▶జాతరలో భక్తుల అవస్థలు...** మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరిశుభ్రత లోపంతో వ్యాధుల ముప్పు కూడా పెరుగుతోంది. భక్తి భావంతో వచ్చే ప్రజలకు ఇలాంటి పరిస్థితులు ఎదురవడం బాధాకరం.

**▶▶బాధ్యత ఎవరిపై ఉంది ▶▶పనులు ఎందుకు ఆలస్యం అయ్యాయి ▶▶నిధులు పూర్తిగా వినియోగించబడ్డాయా ▶▶కాంట్రాక్టు ప్రక్రియ పారదర్శకంగా జరిగిందా........** ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది.జాతర అంటే కేవలం వేడుక కాదు -- భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఆ విశ్వాసాన్ని కాపాడడం నాయకుల కర్తవ్యం. భక్తుల సౌకర్యాలపై నిర్లక్ష్యం చూపడం క్షమించరాని విషయం. తక్షణమే పనులు పూర్తి చేసి, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు రాకుండా కఠిన చర్యలు తీసుకోవాలి. లేదంటే "నాయకుల ఇష్టం -- భక్తులకు కష్టం" అన్న విమర్శ మరింత బలపడుతుంది.

# గోపాల్ రావు పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం...

**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండలంలో నీ. గోపాల్ రావు పల్లె గ్రామంలో. ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం జరిగింది.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మఇండ్లు. మంజూరు చేయగా.వాటిని . గోపాల్ రావు.పల్లి .గ్రామంలో ఇల్లు నిర్మించుకొని.

గృహప్రవేశం చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తూ. గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల గృహ.ప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి గృహ.ప్రవేశశీ.చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజలకు.అనేక సంక్షేమ పథకాలు .తీసుకువచ్చి ప్రజల అభివృద్ధి





ధ్యేయంగా.రాష్ట్రంలో ప్రజలు అభివృద్ధిలో కాకుండా ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టి నిరుపేదలకు అందించాలని ఉద్దేశంతో మహత్తర పథకం తీసుకొచ్చిన రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి .రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ. రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందు ఉంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి పథకాలు తీసుకువచ్చి . వాటినీ.ప్రజలకు ప్రజలకు అందించే విధంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి.వర్గశీ.రాష్ట్ర. ప్రజలకు. అభివృద్ధి ముఖ్యంగా అన్ని పథకాలు.అందిస్తున్నాయని. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకంలో భాగంగానే ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల లోని. గోపాలరావు.పల్లి. గ్రామంలో. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో. కలిసి గృహప్రవేశం చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు. మాట్లాడుతూ మాకు ఇట్టి అవకాశాన్ని కల్పించి మాకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇల్లు కట్టించి ఇచ్చినందుకు. ముఖ్యమంత్రి రేవంత్.రెడ్డికి. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి. సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డికి. తంగళ్ళపల్లి.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్ కి. కాంగ్రెస్ పార్టీ నాయకులకు. ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో. ఏఎంసి. మార్కెట్ .వైస్.చైర్మన్. నేరెళ్ల నర్సింగం.గౌడ్. మార్కెట్ కమిటీ డైరెక్టర్. తిరుపతి రెడ్డి. పొన్నాల పరిసరాలు.మీరాల. శ్రీనివాస్.కాంగ్రెస్ పార్టీ నాయకులు. కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భువనగిరి చైర్ పర్సన్ కు ఘనంగా సన్మానం



**యాదాద్రి, నేటిధాత్రి:** ప్రెస్ నోట్: నూతనంగా ఎన్నికైన భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్. తంగెలపల్లి శ్రీవాణి రవికుమార్ గారినీ ఘనంగా సన్మానించిన "మేర సంఘం" పట్టణ కమిటీ, నాయకులు. ఈరోజు భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ గారికి భువనగిరి పట్టణ మేరు అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ అధ్యక్షతన సన్మానం చేయడం జరిగింది....ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాళ్ల భాస్కర్ గారు, గౌరవ సలహాదారులు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, కొత్త నరసింహస్వామి గారు ప్రధాన కార్యదర్శి మేడిగ జగదీష్ గారు సీనియర్ నాయకులు కొత్త బాలరాజు గారు ఉపాధ్యక్షులు రేణిగుంట్ల విటల్ గారు, ఆదిమూరం బాలరాజు గారు శ్రీమతి గారు గౌరవ సలహాదారులు మోలుగురి నరసింహ గారు మీడియా కృష్ణమూర్తి గారు సభ్యురాలు కొత్తూరు శ్రీలత గారు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మేరు కులస్తులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని భువనగిరి పట్టణ మేరు కుల సంఘానికి, తమ వంతు సహకారం చేస్తామని తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్ గారు హామీ ఇచ్చారు.

# పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి



▶▶దుగ్గొండిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శన..

▶▶వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**నర్సంపేట, నేటిధాత్రి:** పాఠశాల పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు.వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం దుగ్గొండి మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పిహెచ్ ఎస్ పాఠశాలను సందర్శించి, పీఎంశ్రీ పథకం కింద మంజూరైన నిధుల వినియోగం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యా వాతావరణాన్ని సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా తరగతి గదులు, నూతన వంటశాల, భోజనశాల, సైన్స్ ల్యాబ్, ఏటీఎల్ ల్యాబ్, గ్రంథాలయం, బాలురు--బాలికల మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు మరియు పాఠశాల



ప్రాంగణంలోని పచ్చదనాన్ని స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేశారు. పీఎంశ్రీ పథకం లక్ష్యాలకు అనుగుణంగా పాఠశాలలో విద్యార్థులకు ఉత్తమ విద్యా వాతావరణం కల్పించాలన్నారు.నూతనంగా నిర్మించిన వంటశాలను పూర్తిగా శుభ్రపరిచి తక్షణమే వినియోగంలోకి తీసుకురావాలని, ప్రస్తుత వంటశాల ప్రదేశాన్ని ఖాళీ చేసి శుభ్రపరచి అంగన్వాడీ కేంద్రానికి అప్పగించాలని ఆదేశించారు. వంటశాల సమీపంలోని డ్రైనేజీ వ్యవస్థను శుభ్రపరచి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు. నూతన భోజనశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తూ విద్యార్థుల భోజనానికి సద్వినియోగం చేయాలని తెలిపారు.బాలికల మరుగుదొడ్లకు సౌకర్యవంతమైన మార్గం నిర్మించాలని, మరుగుదొడ్ల పరిశుభ్రత మరియు తాగునీటి సదుపాయాల నిర్వహణను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని ఆదేశించారు. సైన్స్ ల్యాబ్‌కు ర్యాంప్ నిర్మించి దివ్యాంగ విద్యార్థులకు సౌలభ్యం కల్పించాలని, అన్ని కిటికీలకు మెష్ అమర్చాలని సూచించారు. గ్రంథాలయంలో పుస్తకాలను



క్రమబద్ధంగా అమర్చి విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించాలన్నారు. సైన్స్ ల్యాబ్ మరియు ఏటీఎల్ ల్యాబ్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు.క్రీడా సామగ్రిని సక్రమంగా ప్రదర్శించి విద్యార్థులను క్రీడల వైపు ప్రోత్సహించాలని, పాఠశాల ప్రాంగణంలోని చెట్లకు పేర్లు పెట్టి క్యూ ఆర్ కోడ్లతో లేబుల్ చేయాలని, "ఒక విద్యార్థి -- ఒక మొక్క" కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని అన్నారు. సందర్శనలో గుర్తించిన లోపాలను ఒక వారం రోజులలోపు సరిచేసి, ఫోటోలతో కూడిన అనుసరణ నివేదికను సమర్పించాలని ప్రధానోపాధ్యాయునికి జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత మరియు నాణ్యమైన విద్యను మరింత బలోపేతం చేయడం ద్వారా పీఎంశ్రీ పథకం లక్ష్యాలను సాధించేందుకు జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఇఓ వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ అరుంధతి, ప్రధానోపాధ్యాయులు రామస్వామి,సంబంధిత అధికారులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద కన్నలికి శాశ్వత త్రాగునీటి పరిష్కారం చూపిన ఎంపీ మద్దిల గురుమూర్తి...

▶▶ఎంపీ నిధులతో మినరల్‌వాటర్ ప్లాంట్...




**తిరుపతి, నేటిధాత్రి:** తిరుపతి పార్లమెంటు పరిధిలోని శ్రీకాళహస్తి నియోజకవర్గం పెద్ద కన్నలి గ్రామంలో దీర్ఘకాల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. గ్రామస్థులు, నియోజకవర్గ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డి సూచనల మేరకు గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించి, తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి ఎంపీ నిధుల నుంచి రూ. 7.50 లక్షలు మంజూరు చేశారు. మంజూరైన నిధులతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే భవన నిర్మాణం పూర్తి కాగా, ప్రస్తుతం వాటర్ ప్లాంట్ యంత్రాంగం అమరిక పనులు చివరి దశలో ఉన్నాయి. రేపటి లోగా అన్ని పనులు పూర్తి చేసి ఆదివారం ప్లాంటును ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.ఎన్నో సంవత్సరాలుగా త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న తమ గ్రామానికి ఈ వాటర్ ప్లాంట్ వరంగా మారుతుందని గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యను గుర్తించి పరిష్కారానికి కృషి చేసిన బియ్యపు మధుసూదన రెడ్డి, అలాగే వెంటనే స్పందించి నిధులు మంజూరు చేసిన ఎంపీ మద్దిల గురుమూర్తికి గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

▶▶రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ జిల్లా పర్యటన



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లాలోని పాఠశాలలను ఆస్పత్రులను విజిట్ చేయుటకు వచ్చిన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ జిల్లా పర్యటన కు వచ్చారు ఈ సందర్భంగా వారిని జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి పుష్పగుచ్చంతో స్వాగతం పలికారు అనంతరం బాలల హక్కుల కమిషన్ మెంబర్ బోర్ర వచన్ కుమార్ భూపాలపల్లి లోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాలను, అంగన్వాడి సెంటర్ ను, మైనార్టీ బాలుర పాఠశాలను, ప్రభుత్వ ఆసుపత్రి సింగరేణి ఏరియా ఆసుపత్రి ను, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ కాటారం ను సందర్శించి, బాలల భవిష్యత్తు కోసం, వారి హక్కుల కోసం ప్రతి ఒక్క డిపార్ట్మెంట్ బాధ్యతగా విధి నిర్వహించాలని, నేటి బాలలే రేపటి పౌరులుగా నవ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించి భవిష్యత్ తరాన్ని బాగు చేయాలని తెలియజేయడం జరిగింది. ఆసుపత్రిలో బాల రోగుల బాగోగులు తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలని డిఎం అండ్ హెచ్ఓ కు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే మైనారిటీ పాఠశాలలోనీ విద్యార్థిని విద్యార్థులకు హెల్త్ చెకప్ చేయాలని పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ కు సూచనలు ఇవ్వడం జరిగింది. అంగన్వాడిలోని పౌష్టికాహారం ప్రతి బాలలకు అందే విధంగా చూడాలని సిడిపిఓ కు సూపర్వైజర్ కు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా చైల్డ్ వెల్ఫేర్ చైర్మన్. హే అనిల్ చందర్రావు జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ మధుసూదన్ డిప్యూటీ సూపర్డెంట్ వెంకటరత్నం బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిరా వెటర్నరీ డాక్టర్ కుమారస్వామి చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ తిరుపతి చైల్డ్ హెల్ప్ లైన్ విభాగం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# దీక్షకుంటలో కంటమహేశ్వర స్వామి దర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**నెక్కొండ, నేటిధాత్రి:** మండలంలోని దీక్షకుంట గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన కంటమహేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై భక్తి భావంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ, "కంటమహేశ్వర స్వామి ఆశీస్సులతో ఈ ప్రాంత ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, నెక్కొండ మండలం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నానని, అన్నారు .సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుకుంటూ గ్రామీణ సంస్కృతిని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత"



అని ఆయన పేర్కొన్నారు. గౌడ కులస్థుల ఐక్యత, భక్తి భావం ప్రశంసనీయమని తెలిపారు. కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లావుడ్య తిరుమల్ చౌహాన్, నర్సంపేట కోర్టు ఏజీపీ న్యాయవాది బండి శివకుమార్, దీక్షకుంట గ్రామ నికి చెందిన పులి సుధాకర్, కటుకూరి కొండల్ రెడ్డి ( శేషారెడ్డి)మైనార్టీ కాంగ్రెస్ నాయకులు షేక్ షబ్బీర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సీనియర్ నాయకులు చల్లా పాపిరెడ్డి, ఇండ్ల రవి, పత్తిపాక సర్పంచ్ సామ్యా నాయక్, యూత్ కాంగ్రెస్ నాయకులు రామారపు రాము, కొంగర దినేష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు, గౌడ కులస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాంలొ పాల్గొన్నారు.

# పామాయిల్ తోటల పెంపకం పై అవగాహన సదస్సు

**కేసముద్రం, నేటిధాత్రి:** కేసముద్రం మండలం కల్వల గ్రామంలో ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో పామాయిల్ తోటల పెంపకం అందులోని యాజమాన్య పద్ధతుల చర్యలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భాగంగా పామాయిల్ తోటలు పెంపకాన్ని ఎలా చేపట్టాలి అలాగే తోటల నిర్వహణ ఎలా



నిర్వహించాలి యాజమాన్య పద్ధతులను వివరించి పామాయిల్ తోటలో ఎలాంటి అభివృద్ధి చెందాలో ఈ కార్యక్రమంలో భాగంగా ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ ఆఫీసర్ ప్రియదర్శిని, అలాగే ఆయిల్ పెడ్ ఆఫీసర్ రాము లు, పి ఎం ఓ రంజిత్, ఏ ఈ ఓ లావణ్య , రైతులు సుధాకర్, అలాగే కలువల గ్రామానికి సంబంధించి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఆయిల్ ఫామ్ వేయవలసిన రైతులు ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ ని 96 76 84 04 73 నెంబర్ను సంప్రదించగలరని ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ వివరించడం జరిగింది.

# సిసిఐ పత్తి కొనుగోలు తేదీ గడువును పొడిగించాలి

**ప్రైవేటు వ్యాపారులు ప్రతి తక్కువ ధరకు కొనుగోలు చేయడం వలన నష్టాల పాలవుతాం.**

**భూపాలపల్లి, నేటిధాత్రి:** కేంద్ర ప్రభుత్వం సిసిఐ పత్తి కొనుగోలు తేదీని తొలగించాలని లేదంటే తీవ్రంగా నష్టపోతామని పత్తి రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పత్తి పంటను ఏడాది రైతులు విపరీతంగా సాగు చేయడం జరిగిందని అన్నారు. కూలీల



కొరత వలన సమయ భావం లేనందున పత్తి చేలలోనే ఇంకా పత్తి ఉందని పత్తి రైతులు పేర్కొంటున్నారు. సిసిఐ మాత్రం నేటితో పత్తి కొనుగోలు గడువు ముగిసినట్లు ప్రకటన ఇవ్వడంతో ఆందోళన అన్నారు రైతుల పక్షాన కేంద్ర ప్రభుత్వం ఆలకించి మరో 15 రోజులపాటు సిసిఐ కొనుగోలు గడువు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వము సిసిఐ ద్వారా కొనుగోలు చేయడం వలనే తమకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా రైతులు పేర్కొంటున్నారు. సిసిఐ మద్దతు ధరతో ఒక్కో క్వింటాలకు రు. 8010 చెప్పున కొనుగోలు చేయడం ద్వారా న్యాయం జరుగుతుందని రైతులు తెలిపారు. అదేవిధంగా సిసిఐ కొనుగోలు గడువు పూర్తి కావడంతో ప్రైవేట్ వ్యాపారులు తక్కువ ధరకు తమను నట్టేట ముస్తారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్ ఆలకించి తమకు న్యాయం చేయాలని పత్తి రైతులు తోటపల్లి సువర్ణ గండు దేవేందర్ సమ్మిరెడ్డి అఫ్జల్ వెంకటమ్మ ములకలపల్లి తిరుపతిలు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

**▶▶కూలీల కొరత కారణంగా పత్తి విక్రయించలేకపోయాం. ▶▶చల్ల వెంకటమ్మ,మహిళ రైతు. మాహదేవ్ పూర్ మండలం, ఇబ్రహీంపల్లి.**



ఈ ఏడాది ఖరీఫ్ పంటలు ఆశాజనకంగా ఉన్నాయని అందులో భాగంగా పత్తి పంటలు ఆలస్యం కావడంతో పత్తి పంట ఆలస్యంగా చేతికి వచ్చింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పత్తి పంటను నమ్ముకున్న రైతులు ఇప్పుడిప్పుడే పత్తి పంట చేతికి వచ్చిందని సిసిఐ ద్వారా తమ న్యాయం జరుగుతుందని వెంకటమ్మ పేర్కొంది. ఇంకా కొంత కూలీల కొరత వలన పత్తి చేలల్లో పత్తి పంటల అలానే నిల్వ ఉందని కొనుగోలు తేదీ గడువును ప్రభుత్వము ప్రకటించడంతో తమకు ఆన్యాయం జరుగుతుందని వాపోయారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ బాధను గుర్తించి జిల్లా కలెక్టర్ల ద్వారా మరో 15 రోజులు సీసీఐ కొనుగోలు గడువును పొడిగించాలని వారు అన్నారు

# భీరంగూడ శివాలయం హుండీ లెక్కింపు

**దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదాన విరాళాలు కలిపి మొత్తం రూ. 80,92,132లు... హుండీ ఆదాయం రూ 8,62,677లు**



**పఠాన్‌చెరువు, నేటిధాత్రి:** బీరంగూడ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తుల అపార విశ్వాసంతో అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, ఈవో శశిధర్ గుప్తా ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ. 8,62,677లు నమోదైంది. దర్శనం టికెట్లు, టెండర్లు, అన్నదాన విరాళాలు కలిపి మొత్తం రూ. 80,92,132లు సమకూరినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇది స్వామి-అమ్మవార్లపై భక్తుల అచంచల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు.బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆలయ కమిటీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన సీపీ, డీసీపీలు, ఏసీపీలు, సీఐలు మరియు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే నిరంతర విద్యుత్ సరఫరా అందించిన విద్యుత్ శాఖ అధికారులు,



తాగునీటి సరఫరా సిబ్బంది, పరిశుభ్రత పనులు నిర్వహించిన మున్సిపల్ సిబ్బంది, సమన్వయం చేసిన అమీన్‌పూర్ ఎమ్మార్వో మరియు ఇతర శాఖల అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.దాతలు, వాలంటీర్లు, మీడియా ప్రతినిధులు, భక్తులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ భవిష్యత్తులో ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని ధార్మిక, సేవా కార్యక్రమాలు చేపడతామని చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్ వెల్లడించారు.

# వృద్ధుల సంక్షేమానికి పాటు పడాలి ఆదర్శ్ రెడ్డి



**పఠాన్‌చెరువు, నేటిధాత్రి:** వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని పటాన్ చెరు నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి డిమాండ్ చేశారు.శుక్రవారం పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని భారతి నగర్ డివిజన్ విద్యుత్‌నగర్ ప్రాంతంలో నూతన సీనియర్ సిటిజన్ కార్యాలయాన్ని ఆయన తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, భారతి నగర్ మాజీ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన వృద్ధులను అభినందించారు.వృద్ధులు తమ అనుభవాలను నేటి యువతరానికి వివరించి దిశానిర్దేశం చేస్తున్నారని తెలిపారు. వృద్ధుల



సంక్షేమమే బీ ఆర్ ఎస్ పార్టీ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లకు అవసరమైన సేవలు, ఆరోగ్య శిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, పెన్షన్ సమస్యల పరిష్కారం వంటి కార్యక్రమాలను ఈ కార్యాలయం ద్వారా చేపడతామని తెలిపారు. వృద్ధులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బాబ్జీ, సంగారెడ్డి జిల్లా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠ రావు, కార్యదర్శి రామారావు పాల్గొన్నారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాటి సత్యనారాయణ, దేవేంద్ర చారి, జావిద్, జగన్మోహన్ చారి, యూసుఫ్, నర్సింహా చారి, వెంకట్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.స్థానిక నాయకులు, కార్యకర్తలు, సీనియర్ సిటిజన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు సాన్నిధ్యంలో మున్సిపల్ విజేతల ఘన సన్మానం



**పఠాన్‌చెరువు, నేటిధాత్రి:** పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురంలో బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి నివాసంలో మున్సిపల్ ఎన్నికల విజేతలకు ఘన సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి హరీశ్ రావ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలను శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన పటాన్‌చెరు నియోజకవర్గానికి చెందిన ఐదు మున్సిపాలిటీల బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్‌లు, చైర్మన్లు, వైస్ చైర్పర్సన్లు, ఎన్నికైన కౌన్సిలర్లందరినీ సన్మానించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో సాధించిన విజయం పార్టీపై ప్రజలు అపార విశ్వాసానికి నిదర్శనమన్నారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పట్టణాభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, పారిశుధ్యం, తాగునీరు, రహదారుల అభివృద్ధి వంటి అంశాల్లో ప్రజాప్రతినిధులు కృషి చేయాలని సూచించారు.ఆదర్శ్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో అహర్నిశలు శ్రమించిన మున్సిపాలిటీ ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇంద్రేశం, గుమ్మడిదల, గడ్డపోతారం, ఇస్నాపూర్, జిన్నారం మున్సిపాలిటీల ఇన్‌చార్జ్‌లు, సీనియర్ నాయకులు, మండల అధ్యక్షులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై విజేతలకు శుభాకాంక్షలు తెలిపారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం లో బ్రహ్మోత్సవాలు



**వనపర్తి, నేటిధాత్రి:**వనపర్తి జిల్లా కేంద్రం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 49వబ్రహ్మోత్సవాలు ప్రారంభం అయ్యాయని ఆలయ చైర్మన్ ధర్మకర్తయ్యలూరి రఘునాథం చార్యులు ఈవో ఎన్ ఆంజనేయులు తెలిపారు బ్రహ్మోత్సవా లలో అంగడి నరేందర్ దంపతులు లగిశెట్టి సాయిప్రసాద్ దంపతులు ఆలయ సిబ్బంది గంగాధర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పూజల అనంతరం భక్తులకు ఆలయ పూజారులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు

# బాధితుడికి ఆర్థిక సహాయం అందజేత.



**మంగపేట, నేటిధాత్రి:** మండలంలోని బుచ్చంపేట గ్రామానికి చెందిన శేరు నర్సింహారెడ్డి అనారోగ్యానికి గురై వరంగల్ లోని ప్రైవేట్ హాస్పిటల్లో ఐసీయులో చికిత్స పొందుతున్న విషయాన్ని గ్రామానికి కొంతమంది యువకులు గ్రామ వాట్సాప్ గ్రూప్ లో పోస్ట్ చేయగా స్పందించిన గ్రూపు సభ్యులు, దాతల ద్వారా సేకరించిన నగదు 53,500/- రూపాయలను శుక్రవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్బంగా బాధితుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ తన ఆరోగ్యం బాగుపడటం కోసం ఆర్థిక సహాయం అందజేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సామ మల్లారెడ్డి, మద్దెల లక్ష్మయ్య, ఉగ్గుమల్ల గణేష్, పిట్టల బాలకృష్ణ, మండల రమేష్, పూజారి యాకంతం,

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత





**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి. మండల కేంద్రంలోని .ఇందిరానగర్ కాలనీలో నిన్న జరిగిన అగ్ని ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు . నగదు రూపాయలు.రెఫ్రిజిరేటర్ కాలిపోయి .ఏమీ లేని.వ్యవస్థలో ఉన్న వారి కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పి . ఇందిరా నగర్. కాలనీలోని వాన రాసి. శ్రీనివాస్ ఇంటికి వెళ్లి. వాళ్ల ఇంటి కుటుంబ సభ్యులు పరామర్శించి వారికి మనోధైర్యం చెప్పి తన వంతు సహాయంగా. క్వింటాల్ బియ్యాన్ని. బియ్యాన్ని అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తంగళ్ళపల్లి మాజీ ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి. ఇట్టి కార్యక్రమంలో. ఏఎంసి వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్. ఎగుర్లప్రశాంత్. పరశు రాములు. నాయకులు యూత్ నాయకులు బాధితులు తదితరులు ఉన్నారు.


# 23 నుండి అంగన్వాడీలు రిలే నిరాహార దీక్షలు...



**సిడిపిఓ కి వినతిపత్రం..**

**పలమనేరు, నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం గతంలో అంగన్వాడిలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ప్రస్తుత బడ్జెట్ లో అంగన్వాడీలకు తగిన కేటాయింపులు ఇవ్వాలని 23 నుండి 27వ తేదీ వరకు రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు శుక్రవారం పలమనేరు ప్రాజెక్టు సిడిపిఓ కి సిఐటియు- ఏఐటీయూసీ -ఐఎఫ్టియు అనుబంధ అంగన్వాడి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి గిరిధర్ గుప్తా మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ప్రభుత్వ మంత్రులు ముఖ్యమంత్రి అంగన్వాడీల సమస్యలను మేము అధికారంలోకి వస్తే వెంటనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. రెండు సంవత్సరాల అవుతున్న ఇప్పటివరకు ఏమాత్రం పట్టించుకోవడం లేదని విమర్శించారు. గతంలో 42 రోజులు సమ్మె సందర్భంగా చేసిన పోరాట ఫలితంగా మినిట్స్ కాపీ ఇచ్చి కొన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని చెప్పారు. అవి కూడా అమలు చేయకపోవడంతో వాటికోసం మళ్లీ ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున పోరాటం చేయడం జరిగింది. పోరాటానికి స్పందించి ప్రభుత్వం కొన్ని సమస్యలు పరిష్కరించినప్పటికీ వేతనాలు పెంచకపోవడం దారుణం అన్నారు. వెంటనే వేతనాలు పెంచాలని, మిగిలిపోయిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని ,వేసవి సెలవు మే నెల మొత్తం ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయాలని, హెల్పర్ల ప్రమోషన్ లో రాజకీయ జోక్యం ఉండరాదని, లబ్ధిదారులకు సరఫరా చేసే బియ్యం, పప్పు, నూనె ఇతర వస్తువులు క్వాంటిటీ పెంచాలని సమస్యలు పరిష్కారం కోసం ప్రాజెక్ట్ స్థాయిలో రిలే నిరాహార దీక్షలు చేపట్టి అప్పటికే పరిష్కారం కాకపోతే జిల్లా స్థాయిలోనూ తర్వాత మార్చి 2న విజయవాడలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.ఈ నిరాహార దీక్షలను అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు అనుబంధ సంఘం నుండి లత, ఏఐటియుసి అనుబంధ సంఘం నుండి శాంతి, ఐ ఎఫ్ టి యూ అనుబంధ సంఘం నుండి కె లక్ష్మీదేవి మొదలగు వారు పాల్గొన్నారు

# నేడు విద్యుత్ లో అంతరాయం




**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్ మండలం లోని పలు గ్రామాలలో శనివారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ ఏఈ మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. మూడవ శనివారం 33 కె.వి లైన్ల మరమ్మత్తు పనులు చేపడుతున్న కారణంగా జైపూర్ మండలం పరిధిలో గల జైపూర్,ఇందారం,కుందారం,పౌనూర్ నాలుగు సబ్ స్టేషన్లకు ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకువిద్యుత్ అంతరాయం కలుగుతుందని,వినియోగదారులు సహకరించగలరని ఏఈ కోరారు.

# సీఎంకు మాజీ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే సలహా



**యాదగిరిగుట్ట, నేటిధాత్రి:** భారతదేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతుంటే.... తెలంగాణలో మాత్రం రేవంత్ రెడ్డి రాజ్యాంగం అమలు చేస్తున్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంతో రేవంత్ రెడ్డి అజెండాతో అనేక మున్సిపాలిటీలో దౌర్జన్యంగా మున్సిపల్ చైర్ పర్సన్ సీట్లను కైవసం చేసుకోవడం.అంతేకాకుండా కౌన్సిలర్లను డబ్బులకు కొనుగోలు చేయడం లేదంటే బెదిరింపులకు పాల్పడడం లేదా వివిధ మార్గాలను ఎంచుకోవడం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ఇష్టం వచ్చిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. కార్యకర్తలు వాళ్ళ వాళ్ళ పార్టీల అభ్యర్థులను కష్టపడి గెలిపించుకుంటే వాళ్లకి అధికారం లేకుండా చేస్తున్నారు.రేవంత్ రెడ్డికి ఒక సలహా ఇవ్వదలుచుకున్న ఇకనుంచి ఎన్నికలు పెట్టకుండా మీకు ఇష్టం వచ్చిన వారికి నామినేటెడ్ చేసుకొని ఈ రాజ్యాన్ని ఏలుకోండి. ఇంకా రెండున్నర సంవత్సరాలు మీ ఆటలు సాగుతాయి వచ్చే ప్రభుత్వం మా కేసీఆర్ ప్రభుత్వమే అప్పుడు ప్రజాస్వామ్యం అంటే ఏంటో బి ఆర్ ఎస్ పార్టీ చూపిస్తది. జై తెలంగాణ జై కేసీఆర్ మాజీ ఆలేరు ఎమ్మెల్యే మాజీ విప్ -గొంగిడి సునీత మహేందర్ రెడ్డి...

# ఇంటి పన్ను వసూలు వేగవంతం చేయాలి

**ఎంపీ ఓశ్రీపతి బాబురావు**



**జైపూర్, నేటిధాత్రి:** జైపూర్‌మండలంలోని జైపూరు, ముదిగుంట, మిట్టపల్లి గ్రామ పంచాయతీ ల లో ఇంటి పన్ను వసూళ్ల ను ఎంపీఓ శ్రీపతి బాపు రావు ఆకస్మికంగా సందర్శించారు. ఇంటి పన్ను వసూళ్లను,ట్రేడ్ లైసెన్స్ లను ముమ్మరం చేసి 100% పూర్తి చేయాలని కార్యదర్శులను ఆదేశించారు.ప్రజలందరూ కూడా అధికారులకు సహకరించి ఇంటి పన్ను చెల్లించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జైపూర్ గ్రామ సర్పంచ్ కూన భాస్కర్, పంచాయతీ కార్యదర్శి బి.ఉదయ్ కుమార్, బొడ్డుసాయి,జూనియర్ అసిస్టెంట్ టి.మల్లేష్ లు పాల్గొన్నారు.

# అంగన్ వాడీ కేంద్రంలో బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం.




**పలమనేరు, నేటిధాత్రి:** పట్టణంలోని రంగాపురం అంగన్ వాడి కేంద్రం నందు వర్కర్ చిలకమ్మ అధ్యక్షతన శుక్రవారం బాల్య వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమం పై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ నజ్మా ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐ సి డి ఎస్, సి డి పి ఓ ఉమారాణి ముఖ్య అతిథులకు హాజరైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ చిన్నతనములో ఆడపిల్లలకు వివాహం చేయడం వలన తీవ్రమైన అనారోగ్యానికి గురై మరణాలకు సంభవిస్తాయని వివరించారు. ఆడపిల్లలు బలహీనపడడమే కాకుండా వారికి పుట్టే పిల్లలకు కూడా ఎదుగుదల లేకుండా బలహీన పడి ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలు గురించి వివరిస్తూ వాటిని ఎలా ఎదుర్కోవాలో పలు సూచనలు ఇచ్చారు. బాలల చట్టాలు ఏ విధంగా ఉన్నాయో వాటిని వ్యతిరేకించి పిల్లలు జీవితాలతో చలగాటమాడే పిల్లల తల్లిదండ్రులకు జరగబోయే పరిణామాలు గురించి క్లుప్తంగా అక్కడ హాజరైన పిల్లల తల్లులకు వివరించారు. సూపర్వైజర్ నజ్మా మాట్లాడుతూ చిన్నపిల్లలను సెల్ ఫోన్లకు ఎంత దూరంగా ఉంచితే అంత మంచి భవిష్యత్తు ఉంటుందని పేర్కొన్నారు . అనంతరం బాలికలపై అఘాయిత్యాలు దొరికే సందర్భంలో తీసుకోవలసిన జాగ్రత్తలు టోల్ ఫ్రీ నెంబర్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 10 98, పి సి పి ఎన్ డి టి యాక్ట్ గురించి వివరించారు. అటు పిమ్మట అక్కడ హాజరైన స్థానిక పిల్లల తల్లులు చేత బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పనిచేసే నివారించే బాధ్యత తీసుకుంటామని అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ సుబ్బమ్మ , మెప్మా ఆర్ పి మున్ని, హెల్పర్ పరిమళ, స్థానికులు పాల్గొన్నారు...


# సెక్యూరిటీ కార్డుల కేటాయింపు టెండర్లలో భారీ అక్రమాలు

**సిపిఐ మందమర్రి కార్యదర్శి కామెరా దుర్గ రాజ్**




**మందమర్రి, నేటిధాత్రి:** మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో 90 మంది అవుట్ సోర్సింగ్ సెక్యూరిటీ గార్డుల కేటాయింపు కోసం నిర్వహించిన టెండర్లలో భారీ అక్రమాలు జరుగుతున్నాయని సిపిఐ పట్టణ కార్యదర్శి కామెరా దుర్గ రాజ్ ఆరోపించారు.రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి అర్హత లేని సంస్థలకు టెండర్లు కట్టబెట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు.శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ..మాధవ్ సెక్యూరిటీ సర్వీస్,తిరంగ సెక్యూరిటీ అండ్ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ సంస్థలకు సరైన ధృవీకరణ పత్రాలు లేవని పేర్కొన్నారు.అధికార పార్టీకి చెందిన మంత్రులు,నేతల అండతో అధికారులపై ఒత్తిడి తెచ్చి ఫైళ్లను వేగంగా కదిలిస్తున్నారని మండిపడ్డారు.ఎల్1 కాంట్రాక్టర్ టెండర్ డ్రా పద్ధతిలో ఎంపికైన తర్వాత హోమ్ డిపార్ట్మెంట్ కు చెందిన పసరా లైసెన్స్ ను ఒక్క రోజులోనే సృష్టించి సమర్పించారని దుర్గ రాజ్ తెలిపారు.వర్క్ ఆర్డర్ తేదీలు,జీఎస్టి వివరాలు పొంతన లేకుండా ఉన్నాయని,ఈఎస్ఐ,పిఎఫ్ బిల్లులు,బ్యాంక్ స్టేట్మెంట్లను నిశితంగా పరిశీలించాలని డిమాండ్ చేశారు.ఎల్2 కాంట్రాక్టర్ కు సంబంధించి ఫైనాన్షియల్ ఇయర్ లో ఒక నెల తక్కువగా ఉందని,పసరా లైసెన్స్ వచ్చి రెండు నెలలు కూడా కాకముందే ఏడాది అనుభవం ఉన్నట్లు పత్రాలు ఎలా సమర్పిస్తారని ప్రశ్నించారు.ప్రైవేట్ సెక్యూరిటీ ఏజెన్సీ రెగ్యులేషన్ యాక్ట్ 2005 ప్రకారం లైసెన్స్ రాకముందు చేసిన పని అనుభవంగా చెల్లదని స్పష్టం చేశారు.కొన్ని సంస్థల వద్ద పని చేయకపోయినా చేసినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించారని ఆరోపించారు. అధికారులు రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా పారదర్శకంగా వ్యవహరించాలని,పూర్తిస్థాయి డాక్యుమెంట్లు ఉన్న వారికే టెండర్ కేటాయించాలని కోరారు.లేనిపక్షంలో ఉన్నతాధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.ఈ విషయంలో మందమర్రి జనరల్ మేనేజర్ తక్షణమే స్పందించి తనిఖీలు చేపట్టాలని వేడుకున్నారు.

# నూతన వదువరులను ఆశీర్వాదించిన ఉప సర్పంచి.



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండల కేంద్రానికి చెందిన సీనియర్ పాత్రికేయులు చింతల సంధ్య, రమేష్ ద్వితీయ పుత్రిక వివాహమునకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిజెపి చిట్యాల మండల అధ్యక్షులు చిట్యాల ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ ఆయన వెంట వల్లల ప్రవీణ్, రాయినిలి లిశ్రీనివాస్ ,గుండ మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ వనరుల అడుగుజాడలు

**జాతీయ మానవ వనరుల అభివృద్ధి నెట్‌వర్క్ సదస్సులో కార్మిక సంస్కరణలు, మార్పు నిర్వహణపై చర్చ...**



**తిరుపతి,నేటిధాత్రి:** తిరుపతి విభాగ జాతీయ మానవ వనరుల అభివృద్ధి నెట్‌వర్క్ ఆధ్వర్యంలో మానవ వనరుల అడుగుజాడలు సంస్థ సహకారంతో 80వ సమావేశం పేరుతో మానవ వనరుల సదస్సు శుక్రవారం హోటల్ పై వైస్రాయ్‌లో నిర్వహించారు. కలుసుకుందాం సహకరిద్దాం -- సేవచేద్దాం అనే అంశంతో జరిగిన ఈ కార్యక్రమానికి సుమారు 20 సంస్థలకు చెందిన దాదాపు 100 మంది మానవ వనరుల నిపుణులు హాజరయ్యారు. మానవ వనరుల నిపుణులు, పరిశ్రమల ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, అధ్యాపకులు మరియు నిర్వహణ విద్యార్థులు పాల్గొని సమకాలీన సవాళ్లు, చట్టపరమైన మార్పులు వంటి అంశాలపై చర్చించారు. జాతీయ మానవ వనరుల అభివృద్ధి నెట్‌వర్క్ -- తిరుపతి విభాగ అధ్యక్షుడు శ్రీ వీవీఎస్ శ్రీధర్ కార్యక్రమాన్ని నిర్వహించి, మానవ వనరుల రంగంలో జ్ఞాన వినిమయానికి వేదికలను సృష్టించడం తమ లక్ష్యమని తెలిపారు. చిత్తూరు మరియు తిరుపతి ప్రాంతాల ఉప ప్రధాన పరిశ్రమల తనిఖీ అధికారి వి. రామకృష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నూతన కార్మిక నియమావళుల అమలులో కట్టుదిట్టమైన అనుసరణ అవసరాన్ని ఆయన ప్రస్తావించారు. పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలు పాటించడం, చట్టబద్ధ బాధ్యతలను సమర్థంగా నిర్వహించడం మానవ వనరుల విభాగం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నూతన కార్మిక నియమావళులు చట్టాలను సరళీకృతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం. పారదర్శక అమలు, భద్రతా సంస్కృతి, బాధ్యతాయుత వ్యవస్థలను మానవ వనరుల నాయకులు ప్రోత్సహించాలి లని ఆయన తెలిపారు. లైలా సమూహం మానవ వనరుల ఉపాధ్యక్షుడు వి. చంద్రశేఖర్ నూతన కార్మిక నియమావళులు మరియు వాటి ప్రభావం" అనే అంశంపై విపులంగా వివరించారు. ఇరవై తొమ్మిది కార్మిక చట్టాలను నాలుగు ప్రధాన నియమావళులుగా ఏకీకృతం చేసిన విధానం, వేతన నిర్వచన మార్పులు, సామాజిక భద్రతా విస్తరణ, పారిశ్రామిక సంబంధాల అంశాలను వివరించారు. ఈ సంస్కరణలతో సంస్థలు తమ మానవ వనరుల విధానాలు,వేతన చెల్లింపు విధానం, చట్టపరమైన అనుసరణ వ్యవస్థలను పునర్వ్యవస్థీకరించాలి. మానవ వనరుల విభాగం పరిపాలనా పాత్రను దాటి వ్యూహాత్మక భాగస్వామిగా ఎదగాలి" అని ఆయన అభిప్రాయపడ్డారు. మానవ వనరుల అడుగుజాడలు సంస్థ ప్రధాన కార్యనిర్వాహణ అధికారి డాక్టర్ రాజ్ మానవ వనరుల వృత్తి అభివృద్ధికి అవసరమైన సాధనాలపై మాట్లాడుతూ డిజిటల్ సాంకేతిక వినియోగం, గణాంక విశ్లేషణ, నిరంతర అభ్యాసం ప్రాముఖ్యతను వివరించారు. సంస్థలలో మార్పు నిర్వహణ అంశంపై జరిగిన చర్చలో అమర రాజా సమూహం సంస్థాగత అభివృద్ధి, శిక్షణ మరియు ప్రతిభా నియామక విభాగాధిపతి జె. శేఖర్, మానవ వనరుల అడుగుజాడలు సంస్థ భాగస్వామి మరియు సలహా విభాగాధిపతి శేషగిరి పట్టమట్ట పాల్గొన్నారు. సంస్థాగత మార్పులను విజయవంతంగా అమలు చేయాలంటే నాయకత్వ నిబద్ధత, సమర్థవంతమైన సమాచార మార్పిడి, ఉద్యోగుల భాగస్వామ్యం కీలకమని వారు పేర్కొన్నారు. కార్యక్రమం ప్రశ్నోత్తర సమావేశం మరియు పరస్పర పరిచయ విందుతో ముగిసింది. నమోదు లేదా పాల్గొనుటకు ఎటువంటి రుసుము లేకుండా నిర్వహించడం విశేషంగా నిలిచింది.

# సేవా ట్రస్టులు సమాజానికి అవసరం

**కమ్మ సేవాసమితి అందిస్తున్న సేవలు అభినందనీయం...**

**చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...**

**కమ్మ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు ఎంపీ, ఎమ్మెల్యేలు...**



**కాణిపాకం,నేటిధాత్రి:** సేవా ట్రస్టులు సమాజానికి అవసరమని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. కాణిపాకంలో కమ్మ సేవా సమితి అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. కాణిపాకంలో నూతనంగా నిర్మించిన కమ్మ భవన్ను చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అంతకు ముందు కాణిపాకానికి విచ్చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలకు,ఇతర ప్రజాప్రతినిధులు,ముఖ్యనాయకులకు పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్మెంట్ కన్వీనర్ గిరిధర్ బాబు నేతృత్వంలో కమ్మ సామాజిక వర్గం నేతలు,కూటమి నాయకులు, కార్యకర్తలు సాదర స్వాగతం పలికారు. అనంతరం కాకతీయ కమ్మవారి నిత్యం అన్నదాన సత్రంలో కమ్మ సేవాసమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ , చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మాట్లాడుతూ దేశంలో స్వచ్ఛంద సేవా సంస్థలు కీలకంగా పనిచేస్తుండటం శుభపరిణామమన్నారు. ముఖ్యంగా పుణ్య క్షేత్రమైన కాణిపాకంలో కమ్మ సేవా సమితి అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, కాణిపాకం ఆలయ పాలకమండలి అధ్యక్షులు మణి నాయుడు, భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కుమార్తె దీపా,పాలకమండలి సభ్యులు వూట్ల నాగరాజు నాయుడు, ఐరాల టిడిపి మండలాధ్యక్షులు హరిబాబు నాయుడు,టిడిపి సీనియర్ నేత చంద్రప్రకాష్ , టీడీపీ చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి , జెడ్పీటీసీ సుచిత్ర , కాణిపాకం పంచాయతీ మాజీ సర్పంచ్ మధుసూదన్,ఐరాల సింగిల్ విండో అధ్యక్షులు శేషాద్రి నాయుడు ,తవణంపల్లి మాజీ మండలాధ్యక్షులు వేణుగోపాల నాయుడు,కూటమి నాయకులు, కార్యకర్తలు, కమ్మ సేవాసమితి ముఖ్య నేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్....**



**కొల్చారం, నేటిధాత్రి:** పదవ తరగతి పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ విద్యార్థులకు సూచించారు. కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి గ్రామంలోనీ జడ్పీ హైస్కూల్లో నిర్వహిస్తున్న పదవ తరగతి ప్రత్యేక తరగతులను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. సబ్జెక్టులను ఏ విధంగా చదవాలి ,మంచి మార్కులు ఎలా స్కోర్ చేయాలో మెళకువలు చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో శత శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు బట్టి పద్ధతికి స్వస్తి పలికి,విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. తూచా తప్పకుండా ప్రత్యేక తరగతులకు హాజరు కావాలన్నారు. విద్యార్థులు టీవీ, ఫోను ,సోషల్ మీడియాలకు దూరంగా ఉండాలన్నారు. ఇష్టం తో చదివి ఉన్నత స్థాయిలో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు




# 11వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలరు జిడి గౌరీకు సన్మానం



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలోని అహమ్మద్ నగర్ కాలనీ 11వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలరు మొహమ్మద్ గౌసోద్దిన్ గౌరికు గురువారంనాడు ఆ వార్డు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రముఖులు ఘనంగా సన్మానించారు. అయితే మొహమ్మద్ గౌసోద్దిన్ గౌరి గెలుపొందిన తర్వాత తన వార్డు ప్రజలకు నేరుగా కలిసి (ఇంటింటికీ తిరిగి) కృతజ్ఞతలు చెప్పడానికి వెళ్లినప్పుడు అతనికి శాలువాతో పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ గాలిబ్, మోద్రన్ యుసుఫ్, అజీజోద్దిన్, మక్సూద్ టైలర్, సయ్యద్ రహీం ఖాజీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొహమ్మద్ హషం, ఏఎంసి మాజీ డైరెక్టరు మొహమ్మద్ అలీమొద్దిన్, తాహేర్, అబ్దుల్ ఖదీర్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శ

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వోడితల ప్రణవ్ బాబు**



**కరీంనగర్,నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రంగయ్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబలను పరామర్శించిన హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు మృతికి గల కారణాలు మృతుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు వారి కుటుంబలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వారి వెంట మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు మసాడి చొక్కా రావు, చిద్రాల దామోదర్ ఉప సర్పంచ్ మడ్డి మహేష్, గ్రామ అధ్యక్షులు మడ్డి అనిల్ మాజీ సర్పంచ్, మేకల ఎల్లారెడ్డి నాయకులు, నల్ల కొండల్ రెడ్డి, పత్తి సమ్మిరెడ్డి,భోగం వెంకటస్వామి, రంజిత్ తదితరులు పాలుగోన్నారు.

# బ్రహ్మోత్సవం



**యాదగిరిగుట్ట నేటిధాత్రి:** మత్స్య అవతారంలో దర్శనమిచ్చిన నరసింహ స్వామి...మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నరసింహుగా కొలువైన దేవదేవుడి మత్యావతార అలంకరణ వైభవం భక్తజనులను అలరించింది. స్వామివారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరు కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవరోజు శుక్రవారం నిత్య పూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తిమంత్ర హోమాలను వైభవంగా చేశారు.

# వరంగల్‌లో అంబెడ్కర్ మార్గ్ ప్రతిపాదనకు కదలిక



**వరంగల్, నేటిధాత్రి:** వరంగల్ నగరంలోని పోచమ్మ మైదానం నుండి లేబర్ కాలనీ జంక్షన్ వరకు గల రహదారిని "అంబెద్కర్ మార్గ్"గా పేరుమార్చి, జంక్షన్ వద్ద అభివృద్ధి పనులు చేపట్టి గ్రీనరీ ఏర్పాటు చేయాలని గత మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తీర్మానం చేయబడిన విషయం తెలిసిందే. అయితే ఆ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాకపోవడంతో స్థానికంగా అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖని ప్రతినిధులు కలవగా, ఆమె లేఖ ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు అవసరమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. శుక్రవారం తెలంగాణ అంబెద్కర్ సంఘం రాష్ట్ర కోఆర్డినేటర్ జన్ను భాస్కర్ ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సురేష్ జోషి, బోగి సువర్ణ సురేష్ లతో కలిసి చాహత్ బాజ్ పాయిని కలిసి మంత్రి ఆదేశాలను అందజేశారు. దీనికి స్పందించిన కమిషనర్ సంబంధిత అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. అలాగే ఈ సందర్భంగా కమిషనర్ కు బుద్ధుడు మరియు అంబేద్కర్ చిత్రపటాలను భాస్కర్ అందజేశారు. అంబెద్కర్ మార్గ్ ఏర్పాటుతో పాటు జంక్షన్ వద్ద గ్రీనరీ అభివృద్ధి పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తమవుతోంది.

# భువనగిరి చైర్ పర్సన్ కు ఘనంగా సన్మానం



**యాదాద్రి,నేటిధాత్రి:** జిల్లా. ప్రెస్ నోట్: నూతనంగా ఎన్నికైన భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్. తంగెలపల్లి శ్రీవాణి రవికుమార్ గారినీ ఘనంగా సన్మానించిన 'మేర సంఘం" పట్టణ కమిటీ, నాయకులుఈరోజు భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్మన్గా ఎన్నికైన తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ గారికి భువనగిరి పట్టణ మేరు అధ్యక్షుడు కీర్తి సత్యనారాయణ అధ్యక్షతన సన్మానం చేయడం జరిగింది....ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు తాళ్ల భాస్కర్ గారు, గౌరవ సలహాదారులు, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు, కొత్త నరసింహస్వామి గారు ప్రధాన కార్యదర్శి మేడిగ జగదీష్ గారు సీనియర్ నాయకులు కొత్త బాలరాజు గారు ఉపాధ్యక్షులు రేణిగుంట్ల విటల్ గారు, ఆదిమూరం బాలరాజు గారు శ్రీమతి గారు గౌరవ సలహాదారులు మోలుగురి నరసింహ గారు మీడియా కృష్ణమూర్తి గారు సభ్యురాలు కొత్తూరు శ్రీలత గారు పాల్గొనడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మేరు కులస్తులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని భువనగిరి పట్టణ మేరు కుల సంఘానికి, తమ వంతు సహకారం చేస్తామని తంగళ్ళపల్లి శ్రీ వాణి రవికుమార్ గారు హామీ ఇచ్చారు

# రాఘవపేట గ్రామంలో ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించిన సర్పంచ్ తోట శ్రీనివాస్




**మల్లాపూర్ ,నేటిదాత్రి:** మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో అంగన్వాడీ సెంటర్లలో గ్రామ సర్పంచ్ తోట శ్రీనివాస్ ఘనంగా పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా సెంటర్లలో సీమంతాలు, అక్షరాభ్యానలు, అన్నప్రసాన మరియు పౌష్టికాహారాలను(గుడ్లు, బాలామృతం) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య వార్డ్ మెంబర్లు ఎండి అమీన్,ఇడగొట్టి లక్ష్మయ్య,మాదం సాగర్,చిట్యాల సుశీల,అడపా హారిక జలపతిలు గ్రామ పంచాయితీ కార్యదర్శి మోహన్ నాయక్ ఎం ఎల్ హెచ్ పి ఓ విక్రమ్ మరియు హెల్త్ సిబ్బంది జ్యోతి,అనూష,ఉమా,రేఖలు మరియు నాయకులు భైరి రవికుమార్ యాదవ్, ద్యావతి వెంకట్,నర్సయ్య,దండ్ల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో నకిలీ ఆధార్ కార్డులతో గదుల మోసం ముగ్గురు అరెస్ట్



**తిరుమల,నేటిధాత్రి:** తిరుమలలో భక్తులకు గదులు దొరకకపోవడాన్ని ఆసరాగా చేసుకొని నకిలీ ఆధార్ కార్డులు ఉపయోగించి గదులు పొందుతూ, వాటిని తిరుమల తిరుపతి దేవస్థానం(టిటిడి)నిర్ణయించిన ధరలకంటే అధిక ధరలకు విక్రయిస్తూ అక్రమంగా డబ్బు ఆర్జిస్తున్న ముగ్గురు వ్యక్తులను తిరుమల టు టౌన్ పోలీసులు అరెస్టు చేసారు. తిరుపతి/తిరుమల: ఇటీవల కాలంలో టి టిడివిజిలెన్స్ ఒ సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదు మేరకు తిరుమల టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయబడినది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపిఎస్.,ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టి నిందితులను పట్టుకోవడం జరిగింది. అరెస్టు చేసిన ముద్దాయిల వివరాలు: గంగా ప్రసాద్ కేశవరావ్ ఖరోడే (34 సం.), హింగోలి జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రం. వందవాసి దినేష్ (27 సం.), బద్వేల్, కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. పత్తిపాటి కిశోర్ కుమార్ (33 సం.), ఖమ్మం, తెలంగాణ రాష్ట్రం. నేర విధానం:ముద్దాయిలు చెడు వ్యసనాలకు బానిసలై సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఆధార్ కార్డులలో ఫోటోలు మరియు నంబర్లను మొబైల్ ఫోన్ ద్వారా మార్ఫింగ్ చేసి నకిలీ ఆధార్ కార్డులు తయారు చేసేవారు. ఆ నకిలీ ఆధార్ కార్డులతో సి ఆర్ ఓ)కార్యాలయంలో రూ. 50/- లేదా రూ. 100/- చెల్లించి గదులు పొందేవారు. అనంతరం ఆ గదులను టిటిడినిర్ణయించిన ధరలకన్నా అధికంగా, ఒక్కో గదిని సుమారు రూ. 1,000/- నుండి రూ. 3,000/- వరకు విక్రయించి అక్రమ లాభాలు పొందుతూ జల్సా జీవితానికి అలవాటు పడ్డారు. ఒకే గదిని రెండు లేదా మూడు సార్లు వేర్వేరు భక్తులకు ఇచ్చి మోసం చేసిన ఘటనలు కూడా వెలుగులోకి వచ్చాయి. ఇటీవల వీరి మోసపూరిత కార్యకలాపాలపై పక్కా సమాచారంతో పోలీసులు మరియు టిటిడివిజిలెన్స్ సిబ్బంది నిఘా ఉంచి, మరిన్ని నకిలీ ఆధార్ కార్డులతో గదులు పొందేందుకు ప్రయత్నిస్తుండగా పోలీస్ మరియు టిటిడి సెక్యూరిటీ సిబ్బంది కలిసి వారిని పట్టుకొని అరెస్టు చేశారు. స్వాధీనం చేసిన సొత్తు: నకిలీ ఆధార్ కార్డులు -- 6, సమ్ సాంగ్,కంపెనీకి చెందిన బ్లూ మరియు బ్లాక్ రంగుల రెండు ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు (నకిలీ ఆధార్ కార్డులు తయారీకి ఉపయోగించినవి) ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరచగా జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగినది. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులు గదులు పొందుటకు అధికారిక మార్గాలను మాత్రమే అనుసరించాలని, దళారుల మాయలో పడకూడదని తిరుమల పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు...

# పురమిత్ర' పిర్యాదులు వెంటనే పరిష్కరించండి

**కమిషనర్ ఎన్.మౌర్య...**



**తిరుపతి,నేటిధాత్రి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పురమిత్ర యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. పురమిత్ర యాప్ ద్వారా వచ్చిన పిర్యాదులను శుక్రవారం సాయంత్రం ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, ఆరోగ్య శాఖ అధికారులతో కలసి ప్రకాశం పార్క్, శివశక్తి కళ్యాణ మండపం, తదితర ప్రాంతాలను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపేందుకు మునిసిపల్ శాఖ పురమిత్ర యాప్ ను ప్రవేశపెట్టిందని అన్నారు. ఈ యాప్ ద్వారా ప్రజల నుండి వచ్చిన సమస్యలను, పిర్యాదులను ఆయా విభాగాల అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని తెలిపారు ముఖ్యంగా చెత్తకుప్పలు, డ్రైనేజీ కాలువల మరమ్మతులు, రోడ్లపై గుంతలు, అనధికారిక భవన నిర్మాణాలు వంటి పిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని తెలిపారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్వర్ణ వార్డులో కార్యదర్సుల హాజరు నమోదు, రికార్డులను పరిశీలించారు. కార్యదర్సులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని తెలిపారు. పురమిత్ర యాప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మధు, శిల్ప, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు ఉన్నారు.

# వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం

**విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నుల పంపిణీ**

**పాఠశాల ఉపాధ్యాయులకు డైరీలు పంపిణి**




**కేసముద్రం,నేటిధాత్రి:** సేవా భావం, సమాజంపై మమకారం ఉంటే మనిషి లేకపోయినా ఆయన ఆలోచనలు నిలిచిపోతాయని మరోసారి రుజువైంది. గ్రామ అభివృద్ధి, విద్యాభివృద్ధికి కృషి చేసిన వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థంగా అర్పణపల్లి గ్రామంలో ప్రజల హృదయాన్ని హత్తుకునే కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో 1వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చదువుతున్న సుమారు 100 మంది విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా అవసరమైన పరీక్షా ప్యాడ్లు, పెన్నులను ఆయన మనవళ్లు అర్ణవ్ కృష్ణ రెడ్డి,అవ్యాన్ రెడ్డి పంపిణీ చేశారు. ఇదే సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు డైరీలను అందజేశారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా వేం పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విద్యార్థుల మధ్య కూర్చొని వారికి స్వయంగా పరీక్షా సామగ్రిని అందించడం విశేషంగా నిలిచింది. చిన్నారుల ముఖాల్లో కనిపించిన ఆనందం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అర్ణవ్ కృష్ణ రెడ్డి అవ్యాన్ రెడ్డి మాట్లాడుతూ, "మా తాత వేం పురుషోత్తం రెడ్డి ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యమై గ్రామాభివృద్ధికి కృషి ఎంతో కృషి చేశారని ఆయన సేవాస్ఫూర్తిని మేము కొనసాగించాలనే సంకల్పంతో ప్రతి సంవత్సరం



ఇలాంటి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరాలని మా తాత యొక్క కోరికను ఈ విద్యార్థిని విద్యార్థులు నెరవేరుస్తారని ఆశిస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, పరీక్షల సమయం దగ్గరపడుతున్న వేళ విద్యార్థులకు అవసరమైన సామగ్రి అందించడం అభినందనీయమని, ఇటువంటి కార్యక్రమాలు పిల్లల్లో ఉత్సాహాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన వారిపట్ల అభినందనలు వెల్లువెత్తుతున్నాయని తెలిపారు. గ్రామ మహిళా సంఘం సభ్యులు మాట్లాడుతూ, "సమాజానికి మేలు చేసే విలువలు ఇలాగే తరతరాలకు చేరాలి" అని అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులోనూ విద్య, ఆరోగ్యం రంగాల్లో సేవా కార్యక్రమాలు ఇలాగే కొనసాగించాలని గ్రామ ప్రజల తరుపున కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, మహిళా సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. వేం పురుషోత్తం రెడ్డి సేవాస్ఫూర్తి గ్రామంలో చిరస్థాయిగా నిలిచేలా ఈ కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది.

# రామాయంపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌గా గజవాడ లావణ్య పదవీ స్వీకారం

**'మార్పులు మాస్ అభివృద్ధే మా లక్ష్యం"..11, 12, 5 వార్డుల్లో మైనంపల్లి పర్యవేక్షణ... మురుగు సమస్యలపై కఠిన ఆదేశాలు..**





**రామాయంపేట,నేటిధాత్రి:** రామాయంపేట మున్సిపల్ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది. కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ లభించిన నేపథ్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన గజవాడ లావణ్య నాగరాజు శుక్రవారం ఘనంగా పదవీ స్వీకారం చేశారు. పట్టణ అభివృద్ధిని ప్రథమ లక్ష్యంగా తీసుకుని ముందుకు సాగుతామని ఆమె స్పష్టం చేశారు. పదవీ స్వీకారం అనంతరం మాట్లాడిన లావణ్య నాగరాజు, గత మున్సిపల్ పాలనలో జరిగిన అవకతవకలకు తెరదించడంతో పాటు పారదర్శకతతో కూడిన పరిపాలన అందిస్తామని ప్రకటించారు. "పక్షపాతం లేకుండా ప్రజలందరికీ మౌలిక వసతులు కల్పిస్తాం. రామాయంపేటను మాస్ అభివృద్ధి దిశగా తీసుకెళ్తాం" అని ఆమె ధృవీకరించారు. అదే వేదికపై వైస్ చైర్మన్ నవనీత గణేష్ కూడా బాధ్యతలు స్వీకరించారు. పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మురుగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టికాంగ్రెస్ పార్టీ మెదక్ జిల్లా అధినేత, మాజీ మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కార్యక్రమం అనంతరం హుటాహుటిన పట్టణంలోని 11, 12, 5 వార్డుల్లో పర్యటించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుపై ప్రత్యక్ష పర్యవేక్షణ చేపట్టారు. అక్కలవాడలోని సిద్దిపేట్ రోడ్డుపక్కనున్న మురుగు కాలువ డంపును పరిశీలించి, వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. నీరు నిల్వ ఉండకుండా అవుట్‌ఫ్లో మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. 12వ వార్డులో రోడ్డుపైకి వస్తున్న మురుగు నీటిపై ఆగ్రహం వ్యక్తం చేసిన



ఆయన, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను పటిష్టం చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణాభివృద్ధి శాఖ, మున్సిపల్ కమిషనర్ తక్షణ చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చెరువుల అనుసంధానంపై కఠిన నిర్ణయం5వ వార్డులోని నిజాంబాద్ రోడ్డులో కొత్తచెరువు నుంచి మల్లెచెరువుకు వెళ్లే కాలువ బురదతో నిండిపోవడాన్ని గమనించిన ఆయన, గతంలో జేసీబీతో శుభ్రపరిచినా సమస్య మళ్లీ తలెత్తడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. చెరువు నీరు సక్రమంగా ప్రవహించేలా పక్కగా ప్రత్యామ్నాయ మార్గం నిర్మించాలని అధికారులకు ఆదేశించారు. పట్టణం మధ్యనుండి రోడ్డు విస్తరణ అంశంపై లబ్ధిదారులతో సమావేశమై, అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. "రోడ్డు అభివృద్ధి పట్టణ పురోగతికి కీలకం" అని పేర్కొన్నారు. పార్టీ శ్రేణుల ఉత్సాహం. రామాయంపేట మున్సిపల్ లో కొత్త పాలన పై ప్రజల్లో ఆశలు పెరిగాయి మాటల్లోనే కాకుండా చర్యల్లోనూ మార్పు చూపాలని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ సమస్యల పరిష్కారంలో కొత్త చైర్పర్సన్ ఎంతవరకు ఫలితాలు సాధిస్తారు చూడాల్సి ఉంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కౌన్సిలర్లు గజవాడ నాగరాజు, బైరన్ స్వప్న కుమార్, అవనిత, స్వప్న, శ్యామల, లావణ్య, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డాకి శ్యామల, స్వామి రవి నాయక్, జంగంపల్లి శంకర్ గౌడ్, చౌదరి చరిత, మద్దెల మాధవి రమేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 22న మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ప్రమాణ స్వీకారం



**భూపాలపల్లి ,నేటిధాత్రి:** ఈనెల 22 ఆదివారం ఉదయం 10 గంటలకు భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ నుండి మున్సిపల్ ఆఫీస్ వరకు ర్యాలీ చేసి అనంతరం మున్సిపల్ ఆఫీస్ లో భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ గా బుర్ర కొమురయ్య వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ పదవి బాధ్యతలు చేపట్టడం జరుగుతుంది కావున భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు కౌన్సిలర్లు కార్యకర్తలు, పట్టణ కమిటీ కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, జిల్లా కమిటీ పట్టణంలో ఉన్నటువంటి, వార్డు అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరై ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు

# ఇందిరమ్మ ఇంటి పనులను ప్రారంభించిన మాజీ కౌన్సిలర్ రవీందర్



**భూపాలపల్లి ,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు కారల్ మాస్ కాలనీ కాపు వాడలో ఎండి ఫరీదా కు ఇల్లు లేకపోవడంతో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో మాట్లాడి ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ చేయించిన మాజీ కౌన్సిలర్ ముంజాల రవీందర్ అనంతరం పాలకాయ కొట్టి పని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాలుగో వార్డ్ అధ్యక్షులు సునీల్ కుమార్ ముష్క రమేష్ కస్తూరి రమేష్ బాలాజీ యూత్ నాయకులు వాసు సంజు వాడ పెద్దమనుషులు శ్రీనివాసు సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులైనటువంటి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐసీఎంఏఐ ప్రాంతీయ సదస్సు ప్రారంభం



**మేడ్చల్,నేటిధాత్రి:** మారుతున్న ప్రపంచ ఆర్థిక ముఖ చిత్రానికి అనుగుణంగా కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ (సీఎంఏ) వృత్తిని పునర్నిర్వచించడమే లక్ష్యంగా ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఎంఏఐ) ప్రతిష్టాత్మక 'రీజినల్ కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెంట్స్ కన్వెన్షన్ ఆర్సీఎంఏసీ 2026' ను శామీర్‌పేట్‌లోని లియోనియా రిసార్ట్స్‌లో నిర్వహించారు. ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్



ఆఫ్ ఇండియాకు చెందిన సదరన్ ఇండియా రీజినల్ కౌన్సిల్ (ఎస్ఐఆర్సీ) ఆధ్వర్యంలో రెండు రోజులు జరగనున్న ఈ సదస్సును శుక్రవారం ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్సీసీ చైర్మన్, ఐసీఎంఏఐ మాజీ అధ్యక్షులు సీఎంఏ డాక్టర్ ఏఎస్ దుర్గా ప్రసాద్ ప్రారంభించారు. 'సీఎంఏ వృత్తిని పునర్నిర్వచించడం, స్థిరమైన విలువను, వ్యూహాత్మక ప్రభావాన్ని పెంపొందించడం' అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి సుమారు 500 మందికి పైగా ప్రతినిధులు హాజరయ్యారు. వీరిలో పరిశ్రమల అధిపతులు, విద్యావేత్తలు, విధానకర్తలు, సీఎంఏ నిపుణులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎన్సీసీ చైర్మన్, ఐసీఎంఏఐ మాజీ అధ్యక్షులు సీఎంఏ డాక్టర్ ఏఎస్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ సంస్థాగత పని తీరును మెరుగుపరచడంలో, దేశ నిర్మాణ మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంలో 'ఇంటిగ్రేటెడ్ కాస్ట్ లీడర్‌షిప్', అమలు, డేటా ఆధారిత నిర్ణయాలు తీసుకోవడం వంటివి అత్యంత కీలకమన్నారు. పని తీరులో అత్యుత్తమ ప్రమాణాలు, బాధ్యతాయుతమైన వృద్ధి, భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కొనే లక్షణాలు పెంపొందించడంలో సీఎంఏ పాత్రను బలోపేతం చేయడంపై ఈ సదస్సు దృష్టి సారించిందన్నారు. స్థిరమైన, బాధ్యతాయుతమైన వృద్ధికి ఈ వృత్తి కట్టుబడి ఉందన్నారు. ఇది కేవలం చర్చా వేదిక మాత్రమే కాదని, ఆచరణాత్మక జ్ఞానాన్ని పంచుకునే వేదికని చెప్పారు. వ్యాల్యూ ఇంజనీరింగ్, డిజిటల్ పెర్ఫార్మెన్స్ మేనేజ్‌మెంట్, స్థిరమైన వృద్ధి చర్యల ద్వారా సంస్థాగత పరివర్తనకు సీఎంఏలను సిద్ధం చేయడమే మా లక్ష్యమన్నారు. రెండు రోజుల ఈ కన్వెన్షన్‌లో పరిశ్రమలు, ఆర్థిక రంగం, గవర్నెన్స్, మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో వస్తున్న నూతన ధోరణులపై సాంకేతిక సెషన్లు, ప్యానెల్ చర్చలు, నిపుణుల ప్రసంగాలు ఉంటాయి. ముఖ్యంగా స్థిరమైన, బాధ్యతాయుతమైన వృద్ధి, సమగ్ర పని తీరు, సీఎంఏ వృత్తిని పునర్నిర్వచించడం వంటి అంశాలపై లోతైన చర్చలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో సీఎంఏ టీసీఏ శ్రీనివాస్ ప్రసాద్, ఐసీఎంఏఐ సెంట్రల్ కౌన్సిల్ సభ్యులు సీఎంఏ డాక్టర్ కేసీహెచ్ఏవీఎస్ఎన్ మూర్తి, ఎస్ఐఆర్సీ - ఐసీఎంఏఐ చైర్మన్ సీఎంఏ విజయ్ కిరణ్ అగస్త్య, ఎస్ఐఆర్సీ ట్రెజరర్ సీఎంఏ కేవీఎన్ లావణ్య, ఐసీఎంఏఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ సీఎంఏ ఖాజా జలాల్ ఉద్దీన్, ఎస్ఏఎఫ్ఏ మాజీ అధ్యక్షులు సీఎంఏ ఏఎన్ రామన్ పాల్గొన్నారు.

# కొలువుదీరిన పాలకవర్గం

**మూడుచింతలపల్లి చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన జాము రవి**

**వైస్ చైర్ పర్సన్ గా శశిరేఖ**



**మేడ్చల్,నేటిధాత్రి:** నూతన పాలకవర్గం కొలువుతీరింది. మూడుచింతలపల్లి మునిసిపల్ ఎన్నికల తరువాత నూతనంగా ఎన్నికైన చైర్మన్ జాము రవి, వైస్ చైర్ పర్సన్ శశిరేఖ లతో పాటు కౌన్సిలర్లు కౌన్సిలర్లు పాపి రెడ్డి, ప్రియాంక, శ్రీవాణి, సరిత, నీరజ్ గౌడ్, నవీన్ నాయక్, లత, శ్రీలత, గోవర్ధన్ రెడ్డి, రాజు, మౌనిక, విష్ణువర్ధన్ రెడ్డి, జంగా రెడ్డి, స్వప్న, మహేశ్వరి, జ్యోతి, రమేష్, మల్లేష్, లత, అజయ్ కుమార్, ప్రభాకర్, మాధవి శుక్రవారం భాద్యతలను చేపట్టారు. అట్టహాసంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని





మునిసిపల్ కమిషనర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించగా వేద పండితుల మంత్రోచ్చారణాల మధ్య పిఠాన్ని అధిరోహించారు. ఈ సందర్భంగా చైర్మన్ జాము రవి మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్నారు. పాలకవర్గంతో కలసి పార్టీలకు అతీతంగా మునిసిపల్ నుఅన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. చైర్మన్, వైస్ చైర్ పర్సన్ గా అనుకున్న కౌన్సిలర్ లకు, ఓటర్ లకు రుణపడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఓ హర్షద్, మేనేజర్ ఉష, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, ఏ టి ఓ దేవేందర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను సన్మానం చేసిన సుమన్



**వనపర్తి,నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మన్ మిడిదొడ్డి మాధవి చైర్మన్ చార్జ్ తీసుకుంటున్న సందర్భంగా వనపర్తి మున్సిపల్ కార్యాలయం దగ్గర రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత వనపర్తి కి వచ్చారు ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు వర్తక సంఘం అధ్యక్షులు పాలాది సుమన్ శాలువతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా రాష్ట్ర ములో ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా ఆర్యవైశ్య వ్యాపారాలు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారని రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు వివరించారు ఈ సందర్భంగా పేద ఆర్యవైశ్య వ్యాపారులు రాష్ట్రవ్యాప్తంగా చాలామంది ఉన్నారని వారిని ప్రభుత్వపరంగా రుణాలిచ్చి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ధనలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నేత ఎస్ ఎల్ ఎన్ రమేష్ వర్తక సంఘం సభ్యులు కొండ కిషోర్ నూకల నాగరాజ్ గార వంశి బొడ్డు శంకర్ అయ్యప్ప కిరాణం పాపిశెట్టి బాలరాజ్ వై వెంకటేష్ లలిశెట్టి శ్రీకాంత్ జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పూరి బాలరాజ్ జిల్లా అధ్యక్షులు ఇటుకూరు బుచ్చయ్య శెట్టి లలిశెట్టి అశోక్ ఆర్యవైశ్య పెద్దలు తదితరులు పాల్గొన్నారు


# అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా కమటం శిరీష కృష్ణారెడ్డి బాధ్యతల స్వీకరణ

**హాజరైన తోటకూర వజ్రెష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, మాజీ డీసీసీ ప్రెసిడెంట్ హరివర్ధన్ రెడ్డి, నక్క ప్రభాకర్ గౌడ్**



**మేడ్చల్,నేటిధాత్రి:** అలియాబాద్ మున్సిపాలిటీ చైర్మన్‌గా కంటం శిరీష కృష్ణారెడ్డి శుక్రవారం అలియాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ హాజరై శిరీష కృష్ణారెడ్డి, వైస్ చైర్ పర్సన్ కే.మాలతి మాధవరెడ్డి, కౌన్సిలర్ లకు అభినందనలు తెలిపారు. నూతనంగా చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కంటం శిరీష కృష్ణారెడ్డి పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజల సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ఇప్పటికే కౌన్సిలర్ లతో మాట్లాడడం జరిగిందని ప్రజా సమస్యలపై అవగాహన కలిగి ఉన్న పాలకవర్గంగా మునిసిపల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. మొదటిగా పారిశుధ్యం, పరిసరాల





పరిశుభ్రత లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టీపీసీసీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, ఏఎంసి చైర్మన్ నర్సింలుయాదవ్, మాజీ చైర్మన్ సత్యనారాయణ మాజీ సర్పంచ్ కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సాయిబాబు, కాంగ్రెస్, బిఆర్ఎస్, బీజేపీ, సిపిఎం, సీఐటీయూ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన భూపాలపల్లి జిల్లా కోర్టు సిబ్బంది

**లంచం తీసుకుంటూ పట్టుపడ్డ కోర్టు సిబ్బంది**

**భూపాలపల్లి ,నేటిధాత్రి:** జిల్లా కోర్టులో ఏసీబీ అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో రూ.5 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు ముగ్గురు కోర్టు సిబ్బంది పట్టుబడ్డారు. పాలకుర్తి సాయి చరణ్ (స్టెనోగ్రాఫర్), పున్నం రజిత, కొమ్ము సునీతలు పట్టుబడ్డ వారిలో ఉన్నారు. సర్టిఫైడ్ కాపీ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయగా గణపురం మండలం కర్కపల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించారుదీంతో ఏసీబీ అధికారులు ముగ్గురిని పట్టుకున్నారు.



# కనుమరుగవుతున్న బాల్యం

**యంత్రాలవుతున్న మనుషులు**




**కొల్చారం, నేటిధాత్రి:** సాంకేతికత పెరిగి లోకం అరచేతిలోకి వచ్చిన మాట వాస్తవమే కానీ, ఆ క్రమంలోనే పాత తరం నాటి మధుర జ్ఞాపకాలు, అనుబంధాలు కనుమరుగవుతున్నాయని ఒక నివేదిక హెచ్చరిస్తోంది. ఒకప్పుడు మట్టి వాసనతో, వీధి ఆటలతో గడిచిన బాల్యం, నేడు కేవలం స్మార్ట్‌ఫోన్ స్క్రీన్లకే పరిమితమవుతోంది.ప్రకృతికి దూరంగా నేటి తరం...గతంలో వర్షం వస్తే కాగితం పడవలు చేయడం, బురదలో ఆడుకోవడం వంటివి పిల్లలకు పెద్ద సంబరం.



కానీఇప్పుడు పిల్లలు వర్షాన్ని కిటికీలోంచి చూడటాని కేపరిమితమవుతున్నారుప్రకృతిని అనుభవించే తీరిక,అవకాశం నేటి తరానికి లేకుండా పోతోంది.కంచంలో ప్రేమమెనులో పిజ్జాలు...వెలుగులో అప్పట్లో పచ్చడి మెతుకులైనా అమ్మమ్మ చేతి గోరుముద్దలతో పదిమంది కలిసి తినేవాళ్లం. అందులోనే అసలైన అమృతం ఉండేది. కానీ నేటి కాలంలో ఆన్లైన్ ఆర్డర్లతో కడుపు నిండుతోంది తప్ప మనసు నిండటం లేదని వీడియో ఆవేదన వ్యక్తం చేస్తోంది. వెన్నెల కథలు వింటూ నిద్రపోయిన ఆ అనుభూతి ముందు ఏ ఏసీ కూలింగ్ సరిపోదని విశ్లేషించిందిపెరిగిన సమాచారం.. తగ్గిన అనుబంధం..ఒకప్పుడు ఒక ఉత్తరం వస్తే అది ఊరంతా కలిసి చదివేవారు. అందులో ఎమోషన్ ఉండేది నేడు వాట్సాప్ సందేశాలు క్షణాల్లో చేరుతున్నాయి కానీ, అందులో ప్రాణం ఉండటం లేదు. దూరం తగ్గినా మనసుల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి.మనోధైర్యంలోపిస్తోంది....నాడు గురువులు దండించినా, దెబ్బలు తగిలినా అది పిల్లల్లో క్రమశిక్షణను, ధైర్యాన్ని పెంచేది. కానీ వీడియో గేమ్స్ లో గెలుపోటములకు అలవాటు పడిన నేటి తరం, నిజ జీవితంలో చిన్న కష్టం వచ్చినా తట్టుకోలేక కుప్పకూలిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు ఆస్తులు సంపాదించే క్రమంలో మనం మానవత్వాన్ని, బంధాలను కోల్పోతున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు, సెలవుల్లోనైనా పిల్లలను ఊర్లకు తీసుకెళ్లి మట్టిని తాకనివ్వండి. మనుషులతో కలవనివ్వండి. ఎందుకంటే బాల్యం ఒక్కసారే వస్తుంది, అది మిస్ అయితే మళ్ళీ తిరిగి రాదు.

# ప్రమాదకరంగా మారిన

**కోహీర్-ఖానాపూర్ రోడ్డు**



**జహీరాబాద్,నేటిధాత్రి:** కోహీర్ మున్సిపాలిటీ నుండి ఖానాపూర్, కొత్తూర్ (కె) గ్రామాల మీదుగా సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రాచన్న స్వామి మందిరం వెలసిన బడంపేట్ గ్రామం వరకు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారి ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. నిత్యం వందలాదిమంది ప్రయాణించే రోడ్డు గుంతలు గుంతలుగా మారి ప్రమాదకర పరిస్థితిలో ఉండటంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఆసుపత్రులకు వెళ్లే గర్భిణీ స్త్రీలు, వృద్ధులు, వికలాంగులు, సైకిళ్లపై పాఠశాలలకు మరియు కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, కోహీర్ మండల కేంద్రం నుంచి నిత్యం రాకపోకలు కొనసాగించే రైతులు, మహిళలు మరియు ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. కోహీర్ నుంచి ఖానాపూర్ గుండా వెళ్లే ఈరోడ్డు ఖానాపూర్ గ్రామంతో పాటు కొత్తూర్(కె), సజ్జాపూర్, బడంపేట్, పర్షపల్లి, గొటిగార్పల్లి తదితర గ్రామాలకు రవాణా సౌకర్యంగా ఉన్నది. నిత్యం వందలాదిమంది ప్రయాణికులకు మరియు వాహనదారులకు ఇబ్బందికరంగా మారి, ప్రమాదాలకు కారణమవుతున్న రోడ్డును త్వరితగతిన బాగుచేసి ప్రజలకు సరియైన రవాణా సౌకర్యాన్ని కల్పించవలసిన బాధ్యత ప్రజల చేత ఎన్నికోబడిన నాయకులకు మరియు ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో జీతాలు పొందుతున్న అధికారులపై ఉన్నది. అందువల్ల అస్తవ్యస్తమై గుంతలు గుంతలుగా మారి ప్రమాదాలకు వేదికగా మారిన కోహీర్ నుంచి ఖానాపూర్ మీదుగా వెళ్లే ప్రమాదకరమైన రోడ్డు పరిస్థితిని నాయకులు, అధికారులు ప్రభుత్వానికి విన్నవించి వెంటనే బాగు చేయించాలి అని కోరుతున్నారు.

# రేజింతల్ గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన



**జహీరాబాద్,నేటిధాత్రి:** న్యాల్కల్ మండల పరిధిలోని రేజింతల్ గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయం, ఎన్ఎంఎన్ఎఫ్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎన్. అభినాష్ వర్మ రైతులకు పథకం అమలు విధానం, ప్రకృతి సాగు ప్రయోజనాలను వివరించారు. వడ్డి, రేజింతల్ గ్రామాల్లో 125 ఎకరాల్లో 125 మంది రైతులతో ప్రకృతి వ్యవసాయం చేపట్టేందుకు నిర్ణయించారు. ఒక్కో రైతు ఒక ఎకరంలో రసాయన రహిత పద్ధతులతో సాగు చేయనున్నారు. రైతులకు మార్గదర్శకత్వం కోసం కృషి సఖిని నియమించి శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడి స్థిరమైన వ్యవసాయం అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఎంపికైన రైతులు తమ తమ పొలాల్లో నమూనా విధానంలో సాగు చేసి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని వ్యవసాయ అధికారి సూచించారు.

# గంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్ష



**జహీరాబాద్,నేటిధాత్రి:** ఝరాసంగంగంజాయి స్మగ్లర్లకు 20 ఏళ్ల జైలు శిక్షవిధించింది సంగారెడ్డి కోర్టు. జిల్లా మొదటి అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి జయంతి తీర్పు వెల్లడించింది. నిందితులకు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2లక్షలు జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండేళ్ల కఠిన కారాగార శిక్ష అనుభవించాలని ఆదేశించారు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం చిలపల్లి తండాకు చెందిన జాదవ్ బన్సీలాల్, రాథోడ్ శంకర్లు 2020లో గంజాయి అక్రమ రవాణా చేస్తూ పట్టుబడ్డారు. ఆందోల్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ మెదక్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఏపీ 10 డబ్ల్యూ 2212 నంబర్ గల వాహనంలో తరలిస్తున్న 850 కిలోల పొడి గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితులను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై నిషేధ డ ఎక్సైజ్ శాఖ అధికారులు కేసు నమోదు చేశారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం కేసును




దర్యాప్తు చేసి చార్జ్ షీట్ దాఖలు చేశారు. కోర్టులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్ సాక్ష్యాధారాలతో వాదనలు వినిపించగా, అభియోగాలు రుజువుకావడంతో కోర్టు నిందితులకు కఠిన శిక్ష విధించింది. సంబంధిత అధికారుల సమన్వయం, పకడ్బందీ దర్యాప్తుతో కేసు విజయవంతమైందని ఉన్నత అధికారులు ప్రశంసించారు

# ఘనంగా కాంట్రాక్టర్ రాజు పటేల్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్,నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గ సివిల్ కాంట్రాక్టర్ రాజు పటేల్ జన్మదిన వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు, పెన్ గన్ ఎడిటర్ రాయికోటి నర్సింలు, కొల్లూరు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దప్పూరు సంగమేష్, డాక్టర్ జాన్ శ్రీకాంత్, కొల్లూరు సర్పంచ్ చింతలగట్టు శివరాజ్ , వనంపల్లి సర్పంచ్ నవీన్ పాటిల్,మాజీ సర్పంచ్ తిమోతి, నాయకులు మాటూరు రాజు, ప్రభాకర్,లాజర్ తధితరులు పాల్గోని రాజు పటేల్ గారికి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభకాంక్షలు తెలియచేసారు

# అగ్నిప్రమాదం 10 లక్షల ఆస్తి నష్టం



**జహీరాబాద్,నేటిధాత్రి:** గురువారం రాత్రి జహీరాబాద్లోని సుభాష్గంజ్లో గల శ్రీ సాయి కాన్ఫెక్షనరీ దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో సుమారు రూ. 10 లక్షల విలువైన ఆస్తి నష్టం వాటిల్లింది. యజమాని దుకాణం మూసి వెళ్లిన తర్వాత మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించి మంటలను అదుపులోకి తీసుకురావడంతో పక్కనే ఉన్న ఇతర దుకాణాలకు పెను ముప్పు తప్పింది.

# నూతన నియామకం



**వీణవంక,కరీంనగర్నేటిధాత్రి:** వీణవంక మండలానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ ను కరీంనగర్ జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘానికి ఉపాధ్యక్షులుగా నియమించారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర సలహాదారులు మహిమల కేదార్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిరవి జిల్లా అధ్యక్షులు తుమ్మ చందు ప్రధాన కార్యదర్శి జక్కుల భూమన్న కోశాధికారి బొంగోని మధు వివిధ మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు పాల్గొన్నారు.

# హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సి.ఎస్.ఆర్ కార్యక్రమం

**ఎస్సీ, బీసీ హాస్టళ్లకు బంక్ బెడ్లు పంపిణీ**



**జహీరాబాద్ ,నేటిధాత్రి:** జహీరాబాద్ ఫిబ్రవరి 19 : ఝరాసంగం మండల కేంద్రంలో గురువారం హ్యుందాయ్ మోటార్ ఇండియా ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్పొరేట్ సామాజిక బాధ్యత (సి.ఎస్.ఆర్) కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఎస్సీ, బీసీ హాస్టళ్లకు మరియు ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన సామగ్రిని అందించింది. విద్యా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడం, విద్యార్థులకు మరింత సౌకర్యవంతమైన అభ్యాస వాతావరణం కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఈ చొరవ కింద హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థుల కోసం మొత్తం 295 బంక్ బెడ్లు, 590 పరుపులు అందజేశారు. అదనంగా 4 మొబైల్ టాయిలెట్లు, 130 ట్రంక్ బాక్స్లు (తాళాలతో), 42 ఇనుప నిల్వ రాక్లు పంపిణీ చేశారు. డిజిటల్ విద్యాభివృద్ధి దృష్ట్యా 2 కంప్యూటర్/ డెస్క్‌టాప్‌లు, 3 స్కానర్‌తో కూడిన ప్రింటర్లు సమకూర్చారు. గ్రంథాలయ అభివృద్ధికి



2 లైబ్రరీ రాక్లు, తరగతి గదుల కోసం 3 టేబులు, 8 ప్లాస్టిక్ కుర్చీలు ఇచ్చారు. వసతి గృహ అవసరాల కోసం 50 దోమతెరలు, 15 ఫ్యాన్లు, 2 బీరువాలు/ అల్మారీలు, 6 విశాలమైన మ్యాట్లు అందజేశారు. ఈ సామగ్రి ద్వారా విద్యార్థులకు మెరుగైన వసతి, పరిశుభ్రత మరియు విద్యా వాతావరణం కలుగుతుందని నిర్వాహకులు తెలిపారు. హాస్టళ్లలో నివసిస్తున్న విద్యార్థులకు సౌకర్యవంతమైన వసతి ఏర్పాటులో ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని స్థానిక అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ... సమాజాభివృద్ధికి విద్య కీలకమని, భవిష్యత్తులోనూ విద్యారంగానికి తమ వంతు సహకారం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్వర్, మిత్ర ఓలిస్టిక్ స్వచ్ఛంద సేవ సంస్థ ప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా తీర్పును గౌరవించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ సీపీఐ పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయగా మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. క్యాతన్ పల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్-సీపీఐ ఉమ్మడి అభ్యర్థులుగా పోటీ చేసిన 14 మందిని క్యాతనపల్లి ప్రజలు అఖండ మెజారిటీతో గెలిపించుకున్నారని అన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికను రెండుసార్లు కావాలనే వాయిదా వేశారని తెలిపారు.కౌన్సిలర్ బబ్బెర స్వర్ణలతను అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ గుండాలే పోలీస్ ట్రాఫిక్ కోన్లను విసిరేస్తూ అలజడి సృష్టించిన దృశ్యాలు వీడియోల్లో స్పష్టంగా కనిపిస్తున్నాయని స్పష్టం చేశారు.డిసిసి అధ్యక్షుడు మున్సిపల్ కార్యాలయం ముందు కూర్చుని అధికారులను బెదిరించడం గమనార్హం అని అన్నారు.సీపీఐ అభ్యర్థులు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని, వారిని మభ్యపెట్టే ప్రయత్నాలు విఫలమయ్యాయని, వారు ఇప్పటికీ మాతోనే ఉన్నారని స్పష్టం చేశారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు కూడా ఈ పొత్తుకు కట్టుబడి ఉండాలని స్పష్టమైన మద్దతు తెలిపారన్నారు. కూటమి పిలుపునిచ్చిన బంద్‌కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రజలు, వ్యాపారులు, పాఠశాలల యాజమాన్యాలు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో మనుగడ ఉండాలంటే, ప్రజా తీర్పును గౌరవించి చైర్మన్ పీఠాన్ని కూటమికి వదిలిపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వనం సత్యనారాయణ, మిట్టపల్లి పౌలు,సాంబయ్య, మొండి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రంజాన్ తొలి శుక్రవారం ప్రార్థనలు



**జహీరాబాద్,నేటిధాత్రి:** పవిత్ర రంజాన్ మాసంలో శుక్రవారాలకుఎనలేని ప్రాధాన్యత ఉంటుంది. రంజాన్ తొలి శుక్రవారం మసీదులన్నీ ముస్లింలతో కిటకిటలాడాయి. ఈసారి తొలి శుక్రవారం రోజే రెండవ ఉపవాస దీక్ష రావడం విశేషం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ ఝరాసంగం, మండల కేంద్రాలు, గ్రామాల్లోని మసీదుల్లో ముస్లింలు సామూహికంగా భక్తిశ్రద్ధలతో జుమా నమాజు చేశారు. శుక్రవారం నమాజులతో మసీదుల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆవరణలో ఇత్తరు, మిస్వాక్, టోపీలు, ధార్మిక పుస్తకాల స్టాళ్లు వెలిశాయి. నియోజకవర్గ ఝరాసంగం, మండల కేంద్రాలు, గ్రామాల్లోని మసీదుల్లో ఆలంగిరి జామ మసీదు, తదితర మసీదుల్లో ముస్లింలు జుమా నమాజు చేశారు. ఇమామ్లు రంజాన్ విశిష్టత గురించి వివరించారు. రంజాన్ నెలలో విధిగా జకాత్, ఫిత్ర చెల్లించాలని సూచించారు. రంజాన్ నెల 30 రోజులు దేవుని భక్తి భావానాలతో భక్తి శ్రద్ధలతో దీక్షలు ఉపవాసాలు చేసుకోవాలని మసీదు గురువు ఫిర్దోస్ వివరించారు ఎందుకంటే ఈ నెల ముస్లింలకు పవిత్రమైనదని దేవుని భక్తిశ్రద్ధలతో పాటించాలన్నారు,

# రెడ్డిపల్లి అంగన్ వాడీ కేంద్రం -2 ఆరోగ్య లక్ష్మి కమిటీ కార్యక్రమం



**వీణవంక, నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో అంగన్ వాడీ-2 లో ఆరోగ్య లక్ష్మి కమిటీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ కర్ర విజయ భగవాన్ రెడ్డి చేతులమీదుగా పిల్లలకు యూనిఫామ్స్ అందజేశారు విజయ భగవాన్ రెడ్డి మాట్లాడుతూ.... ఆరోగ్య లక్ష్మి కమిటీ సభ్యులు ప్రధానంగా పిల్లల ఆరోగ్యం గర్భిణీలు తల్లులకు ఇచ్చేఆహారారం శుభ్రత గురించి చర్చించారు అంగన్ వాడీ లో పిల్లలకి ఇచ్చే ఆహారం పోషకాహారం గురించి సమీక్షించే మెరుగుపరచవలసిన అంశాల గురించి గుర్తించి, పిల్లలకు టీకాలు ఆరోగ్య జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించారు పిల్లల తల్లిదండ్రులకు ప్రీ స్కూల్ ను వినియోగించుకోవాలని సూచన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కట్ట సరిత, ఆయమ్మ వడ్డపల్లి లక్ష్మి , ఉప సర్పంచ్ ఉయ్యాల రాణి రాజు, గ్రామ వార్డు సభ్యులు వడ్డేపల్లి సుజాత, పోతుల శ్రీలత,పోతుల వనజ ఉయ్యాల నాగరాజు, అంబాల అనిల్ ,గుంటి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# 24 వ వార్డు లో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం

**24వ వార్డ్ కౌన్సిలర్ వేముల జ్యోతి- శ్రీకాంత్**



**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపల్ పరిధిలోని కారల్ మార్క్స్ కాలనీ 24 వార్డులో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని శరత్ మ్యాక్సీ విజన్ వారి సహకారంతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా సిపిఐ జిల్లా సమితి సభ్యులు 24 వ వార్డు ఇంచార్జ్ వేముల శ్రీకాంత్ 24 వార్డులో కౌన్సిలర్ వేముల జ్యోతిప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 24వ వార్డులో ఉన్న ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఇటువంటి వైద్య శిబిరాలు 24 వార్డులో కౌన్సిలర్ వేముల జ్యోతి ఆధ్వర్యంలో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ వార్డు అధ్యక్షులు అశోక్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ ఇర్ఫాన్, షాబీర్ ఖాన్, సతీష్, చారి తదితరులు పాల్గొన్నారు. 24 వ వార్డు లో ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం

# ఎన్నికల ఫలితాలు పనితీరుకు గీటురాయి కాదు !



**డెస్క్, నేటిధాత్రి:**
రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రయోజనాత్మక నిర్ణయాలు ఇంకా తీసుకోలేదు. అయితే వరుస ఎన్నికల్లో గెలవడం వల్ల అధిష్టానం వద్ద మార్కులు కొట్టేశారు. మంత్రులంతా కలసి కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, రాహుల్‌ను కలిసి శహభాష్ అనిపించుకున్నారు. ఇలాగే పనిచేయండని కాంగ్రెస్ అగ్రనేతలు దీవించి పంపారు. ఇది మాత్రమే కాంగ్రెస్ విజయం కాదు. ఢిల్లీలో కూర్చున్న నేతలకు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన లేదు. సిఎం రేవంత్ కూడా క్షేత్రస్థాయి సమస్యలపై ఇంకా దృష్టి సారించలేదు. ప్రధానంగా తాగు,సాగునీటి సమస్యలు, రైతుల నుంచి ధాన్యం సేకరణ, గిట్టుబాటు ధరలు అందించడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడం వంటివన్నీ ప్రధానంగా వెన్నాడుతున్నాయి. క్షేత్రస్థాయిలో తెలంగాణలో అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. కెసిఆర్ ప్రభుత్వం ఉన్న సమయంలో ఉన్న సమస్యలే ఇంకా ఉన్నాయి. అవేవీ పరిష్కారం కాలేదు. రేవంత్ సర్కార్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో బలంగా వ్యాపించిన తరుణంలో మునిసిపల్ ఎన్నికలు జరిగాయి. అంతకు ముందు పంచాయితీ, ఇంకా అంతకుముందు రెండు ఉప ఎన్నికలు జరిగాయి. వీటన్నింటిలో కాంగ్రెస్ విజయం సాధించింది. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పాలనకు గీటురాయి కాబోవు. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వంపై కొంత కాలంగా విరుచుకుపడుతోంది. రేవంత్‌రెడ్డి సర్కార్ పనైపోయినట్టేనని ప్రచారం చేస్తోంది. ఆ పార్టీ నాయకులు అది నిజమని కూడా నమ్ముతున్నారు. ఈ ప్రచారానికి తోడు ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు దాటినందున ఇటీవలి వరుస ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే బిఆర్ఎస్ అంచనాకు భిన్నంగా కాంగ్రెస్ పార్టీ మంచి ఫలితాలు సాధించింది. కేటీఆర్,హరీష్ రావులుకు ఈ ఫలితాలు ఓ రకంగా హెచ్చరిక లాంటివి. ఎందుకంటే గత పాలనలో తాము చేసిన పాపాలను పక్కన పెట్టి అదేపనిగా విమర్శలు చేస్తూ పోతే ప్రజలు ఆదరిస్తారని అనుకుంటున్నారు. ప్రజలు అన్ని విషయాలు తెలుసుకుంటున్నారు. ఏవరేమిటో గ్రహిస్తున్నారు. అయితే సిఎం రేవంత్ అందరినీ కలుపుకుని వరుస విజయాలను సాధిస్తున్నారు. కాంగ్రెస్ అంటేనే అసమ్మతి గుర్తుకు వస్తుంది. ఆ పార్టీలో ఎవరికి వారే ముఖ్యమంత్రి స్థాయి నాయకులమని భావిస్తారు. ఏక నాయకత్వాన్ని అంగీకరించరు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఇప్పటికీ తమ నేతగా అంగీకరించడం లేదు. కాంగ్రెస్ పార్టీలో ఆయన జూనియర్ అని పలువురు వ్యాఖ్యానిస్తూనే ఉన్నారు. కాంగ్రెస్‌లో సీనియర్లం అని భావిస్తున్న వాళ్లు రేవంత్‌రెడ్డి నాయకత్వాన్ని ఇప్పటికీ అంగీకరించడం లేదు. లాటరీ తగిలినట్టు రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి పదవి దక్కిందని బిఆర్ఎస్ చేస్తున్న ముఖ్యంగా కెటిఆర్ చేస్తున్న ఆరోపణలను వీరు కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఎవ్వరినీ నొప్పించకుండా వెళుతోంది. అందుకే కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంది. అయితే, రేవంత్‌రెడ్డి మాత్రం వ్యూహాత్మకంగా పార్టీలో, ప్రభుత్వంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంటూ, అగ్ర నాయకకతంవ ముందు మార్కులు కొట్టేస్తున్నారు. సందర్భం వచ్చినప్పుడు తనకున్న పట్టు ఏమిటో నిరూపించుకుంటున్నారు. మునిసిపల్ ఎన్నికల్లో మంత్రులందరికీ జిల్లాల వారీగా బాధ్యతలు అప్పగించి సమన్వయం చేసుకొని సత్ఫలితాలను సాధించారు. దాదాపు అన్ని జిల్లాల్లోనూ మంచి ఫలితాలను సాధించేలా రేవంత్‌రెడ్డి వ్యూహ రచన చేశారు. తనకంటే ఎంతో మంది సీనియర్లున్న కాంగ్రెస్‌ను ఏక తాటిపై నడిపించడంలోనూ రేవంత్‌రెడ్డి కృతకృత్యులయ్యారు. కాంగ్రెస్ సీనియర్లు కూడా తన నాయకత్వాన్ని అంగీకరించక తప్పని పరిస్థితిని కల్పిస్తూ వస్తున్నారు. రాజకీయాల్లో పార్టీలకైనా, నాయకులకైనా ఎన్నికల ఫలితాలే గీటురాయి. మొన్న పంచాయతీ ఎన్నికలు, నిన్న మునిసిపల్ ఎన్నికల్లో 60 శాతంపైగా స్థానాలను కైవసం చేసుకోవడం ద్వారా తన నాయకత్వ విషయంలో ఎదురవుతున్న ఆటంకాలను ఆయన అధిగమిస్తూ వచ్చారు. ఈ ఫలితాలతో పాటు తెలంగాణలో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాలు ముఖ్యమంత్రిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతున్నట్టుగా ఉంది. తాజాగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం కూడా రేవంత్ భుజం తట్టి ప్రోత్సహించింది. శహభాష్ అంటూ పొగిడింది. ఇలాగే నడవండి అంటూ అందరినీ కలిపి సూచించింది. అయితే ఇవొక్కటే రేపటి గెలుపునకు బాటలు వేయవు. గుణాతమక మార్పులు రావాలి. చిన్నచిన్న సమస్యలను కూడా పరిష్కరించడం లేదు. మంత్రులు వసూల్ రాజాలుగా మారారని పుంఖానుపుంఖానుగా ఆరోపణలు వస్తున్నాయి. పర్సంటేజీలకు అలవాటు పడ్డారని అంటున్నారు. ప్రభుత్వంలో సమన్వయం, జవాబుదారీతనం పెంపొందించాలి. అదే సమయంలో ప్రభుత్వంలో వివిధ స్థాయిల్లో అవినీతి పెచ్చరిల్లుతోంది. ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని తగ్గించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలి. మంత్రుల తీరు కూడా ఎవరికి వారే యమునా తీరే అన్నట్టుగా ఉంటోంది. ఈ అంశంపై కూడా ముఖ్యమంత్రి దృష్టి సారించాలి. ఉద్యోగుల్లో లంచావతారాలు పెరిగాయి. విద్యుత్ శాఖలో ఏకబిగిన ఓ 9మందిని సస్పెండ్ చేశారు. రోజుకోచోట్ ఎక్కడో ఒక ఉద్యోగి లంచం తీసుకుంటూ పట్టుబడుతున్నాడు. ఈ సమస్య పోవాలి. గంజాయి బ్యాచ్‌లను నిరోధించాలి. అయితే ఇల్లు అలకగానే పండుగ కాదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినంత మాత్రాన సార్వత్రిక ఎన్నికల్లోనూ ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని భావించడానికి లేదు. ఈ ఫలితాలు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్‌రెడ్డి స్థానం మరింత పటిష్ఠమవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. సార్వత్రిక ఎన్నికలకు ఇంకో మూడేళ్ల వ్యవధి ఉంది. 2029లో జమిలి ఎన్నికలు వస్తాయని చెబుతున్నారు. అది నిజమైతే బీఆర్ఎస్‌కు మైనస్ అవుతుంది. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం పట్ల ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోగలగాలి. అందుకు కార్యాచరణ అవసరం.

## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు

### కాంగ్రెస్‌లో భిన్నాభిప్రాయాలు..అభినందించిన శశిథరూర్



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్‌పై రకరకాల వ్యాఖ్యానాలు వచ్చాయి. ప్రధానంగా కాంగ్రెస్‌లో దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ మరోసారి కేంద్ర ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ చాలా బాగా జరిగిందంటూ కొనియాడారు. పెద్ద కార్యక్రమాల్లో కొన్ని అవాంతరాలు జరుగుతుంటాయని.. అయినా కూడా కేంద్రం చాలా బాగా నిర్వహించిందని మెచ్చుకున్నారు. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. ఏఐ సమ్మిట్‌ను విమర్శించారు. 'అస్తవ్యస్తమైన ప్రజా సంబంధాల ప్రదర్శన' అని అభివర్ణించారు. చైనా ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కూడా తీవ్రంగా తప్పుపట్టారు. ఫిబ్రవరి 17న జరిగిన శిఖరాగ్ర సమావేశాల ప్రారంభ రోజున పొడవైన క్యూలు, భారీ జనసమూహం, లాజిస్టికల్ సమస్యలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి. భద్రతా సిబ్బంది నుంచి స్పష్టమైన సూచనలు లేకుండానే గేట్లు మూసేశారని సందర్శకులు తెలిపారు. పెద్ద ఎత్తున వార్తలు హల్‌చల్ చేశాయి. అలాగే గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ విశ్వవిద్యాలయం వివాదానికి దారితీసింది. 'ఓరియన్' అనే రోబోటిక్ కుక్కపై విమర్శలు రావడంతో ఆ విశ్వవిద్యాలయాన్ని ఎక్స్‌పో స్థలాన్ని ఖాళీ చేయమని కోరారు. ఇదిలా ఉంటే ఏఐ సమ్మిట్ నిర్వహణను రాహుల్ గాంధీ తప్పుపడితే.. శశిథరూర్ మాత్రం అభినందించారు. శిఖరాగ్ర సమావేశానికి వెళ్లే అవకాశం నాకు లభించకపోయినా శుక్రవారం నేను ఇక్కడ మాట్లాడుతున్నాను. నాకు అర్థమైనంత వరకు మొదటి రెండు రోజులు చాలా బాగా గడిచాయి. కొన్ని లోపాలు, కొన్ని సంస్థాగత విషయాలు ఉన్నాయి. ఇవి ఒక పెద్ద కార్యక్రమంలో జరుగుతాయని శశిథరూర్ తెలిపారు. ఇటీవలే శశిథరూర్‌తో కాంగ్రెస్ పెద్దలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయా సమస్యలపై చర్చించారు. కేరళ ఎన్నికల వేళ ఇదో శుభపరిణామంగా భావించారు. మళ్లీ ఇంతలో ఏమైందో ఏమో తెలియదు గానీ.. మరోసారి కేంద్ర ప్రభుత్వాన్ని శశిథరూర్ ప్రశంసించారు.

## ట్రంప్ నిర్ణయాలపై విమర్శలు



### ఇండో అమెరికన్లలో తీవ్ర అసంతృప్తి

వాషింగ్టన్, నేటిధాత్రి:
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలపై ఇండో-అమెరికన్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ట్రంప్ తీసుకుంటున్న చర్యలు మింగుడు పడడం లేదు. ఇప్పటికే అమెరికాలో ఆ దేశస్తులు రోడ్డెకకి నిరసనలు తెలిపారు. రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను నిర్వహిస్తున్న తీరును 55 శాతం మంది వ్యతిరేకిస్తున్నారు. కార్నెగి ఎండోమెంట్ ఫర్ ఇంటర్నేషనల్ పీస్ విడుదల చేసిన '2026 ఇండియన్ అమెరికన్ ఆటిట్యూడ్ సర్వే'లో ఈ విషయం వెల్లడైంది. యూగవ్ భాగస్వామ్యంతో నవంబర్ 25, 2025 నుంచి జనవరి 6, 2026 మధ్యలో ఈ సర్వే జరిగింది. ఇందులో వెయ్యి మంది ఇండియన్ అమెరికన్లు పాల్గొన్నారు. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాల విషయంలో ట్రంప్ విధానాలను 55 శాతం మంది వ్యతిరేకించారు. వాణిజ్యం, వ్యూహాత్మక సహకారంలో నెలకొన్న విభేదాలు క్వాడ్ కూటమని, ఇండో-పసిఫిక్ లక్ష్యాలను దెబ్బతీశాయని వారు పేర్కొన్నారు. 25 శాతం మంది మాత్రం ఎలాంటి అభిప్రాయాన్ని వ్యక్తంచేయలేదు. మరో 20 శాతం మంది ఆమోదించడం గమనార్హం. మాజీ అధ్యక్షుడు జోబైడెన్‌కు ఈ ఆమోదరేటు 48 శాతంగా ఉండటం గమనార్హం.

## తొందరేమీ లేదు..అన్నింటికి మూల్యం తప్పదు

### తన ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండించిన అంబటి



గుంటూరు, నేటిధాత్రి:
తొందరేమీ లేదు.. అన్నింటికి మూల్యం చెల్లించుకునే సమయం వస్తుందని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పర్మిషన్ తీసుకునే నల్లపాడు వెంకటేశ్వరస్వామి గుడికి వెళ్లాను. టీడీపీ నేతలు కర్రలు, రాడ్లు తీసుకుని నా కారు మీదకు వచ్చారు. టీడీపీ నేతలు కట్టిన ఫ్లెక్సీని చించలేదు. ఇది మంచి సాంప్రదాయం కాదని చెప్పా. గూండాలు 4 గంటల పాటు బీభత్సం సృష్టిస్తే పోలీసులు ఏం చేశారని అంటూ ఆయన ప్రశ్నించారు. పోలీసులు, గూండాలు ఏకమై దారుణంగా ఇంటిపై దాడి చేశారు. ఆ మాట అనడాన్ని నా అంతరాత్మ ఒప్పుకోలేదు.. నేను బాధపడ్డాను. టీడీపీ నేతలు తిడుతున్నారనే ఉద్దేశంతో మాట అన్నాను. బ్యాచ్‌లుగా బ్యాచ్‌లుగా నా ఇంటిపై దాడి చేశారు. ఇంట్లో నా పిల్లలు, నా మనవళ్లు ఉన్నారు. పోలీసులు సాక్షిగానే నా ఇంటి మీద దాడి చేశారు. నాలుగు గంటల పాటు నా ఇంటి మీద కరాళ నృత్యం చేశారు. పోలీసులు రక్షణ కల్పించలేక పారిపోండి అన్నారు. ఇదిలావుంటే అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి.. బుధవారం బెయిల్‌పై విడుదలైన అంబటి రాంబాబు తాడేపల్లిలోని వైఎస్ జగన్ నివాసానికి వెళ్లి ఆయనను కలిశారు. తనపై టీడీపీ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, టీడీపీ రౌడీ మూకలు తన ఇంటిని ధ్వంసం చేసిన తీరు, హత్యాయత్నం, పోలీసుల నిర్లిప్త వైఖరి, కొంతమంది పోలీసు అధికారుల అత్యుత్సాహం వంటి అంశాలను వైఎస్ జగన్‌కు వివరించారు. తప్పుడు కేసులపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, చట్టపరంగా ఎదుర్కొందామని వైఎస్ జగన్ భరోసా ఇచ్చారు. అధికార పార్టీకి ఒత్తాసు పలుకుతూ వ్యవహరిస్తున్న కొంతమంది పోలీసు అధికారుల తీరును జగన్ తీవ్రంగా తప్పుబట్టారు. ప్రజల పక్షాన, ప్రజల తరుపున చేస్తున్న పోరాటంలో ఎదురయ్యే ఆటంకాలు, వేధింపులు ధీటుగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలుద్దామని, పార్టీ నాయకులు, క్యాడర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ భేటీలో అంబటితో పాటు ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్, మాజీ ఎంపీ నందిగం సురేష్, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షుడు దేవినేని అవినాష్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు.

## వైభవంగా బ్రహ్మోత్సవాలు

### మత్స్యావతార అలంకారంలో నారసింహుడు



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:
మహిమాన్విత యాదగిరిగుట్టపై పంచ నారసింహుడిగా కొలువైన దేవ దేవుడి మత్స్యావతార అలంకార వైభవం భక్త జనులను అలరించింది. స్వామి వారి ప్రధానాలయం లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడోరోజు శుక్రవారం నిత్యపూజ కైంకర్యాల అనంతరం మూలమంత్ర, మూర్తి మంత్ర హోమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారిని అభిషేకించి మత్స్యావతారుడిగా అలంకరించి ఆస్థానం చేశారు. నాలుగు వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, దివ్యప్రబంధ ప్రాశుర పఠనాలను కనుల పండువగా చేపట్టారు. దుష్ట శిక్షణ..శిష్ట రక్షణ కోసం మహా విష్ణువు అవతార రూపాల్లో స్వామివారిని ఉత్సవాల్లో అలంకరించి సేవించడం ప్రత్యేకత అంటూ ప్రధానార్చకులు మత్స్యావతార విశిష్టతను వివరించారు. పట్టు వస్త్రాలు, బంగారు, వజ్రా భరణాలు, వివిధ రకాల పుష్పాలతో దివ్య మంగళకరంగా అలంకరించిన స్వామి వారిని కొలుస్తూ మంత్రోచ్చరణలు, మూలమంత్ర జప స్తోత్రాలు సాగుతుండగా గోవిందనామ స్మరణ మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భవాని శంకర్, అనువంశిక ధర్మకర్త బీ. నరసింహ మూర్తి, డీఈవో భాస్కర్ శర్మ, ప్రధాన అర్చకులు కాందూరి వెంకటాచార్యులు, భట్టర్ సురేంద్రాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

### మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్



లండన్, నేటిధాత్రి:
ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

## హిందూపురంలో బాలయ్యకు నివాసం

### కొత్త ఇంటి నిర్మాణానికి భార్యతో కలసి శంకుస్థాపన



హిందూపురం, నేటిధాత్రి:
హిందూపురం శాసనసభ్యులు, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ సొంతింటి కల నెరవేర్చుకుంటున్నారు. శుక్రవారం సతీమణి వసుంధర దేవితో కలిసి ఎమ్మెల్యే బాలకృష్ణ సొంతింటి నిర్మాణం కోసం భూమి పూజ నిర్వహించారు. హిందూపురంలో హ్యాట్రిక్ విజయంతో మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నందమూరి బాలకృష్ణ ఇన్ని రోజులు ఇక్కడ అద్దె ఇంట్లోనే ఉంటున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే బాలకృష్ణ హిందూపురంలో ఓ ఇంటి వాడవుతున్నారు. 2014, 2019, 2024 ఎన్నికల్లో వరుసగా గెలిచిన ఎమ్మెల్యే బాలకృష్ణ.. నియోజకవర్గ పర్యటనకు హైదరాబాద్ నుంచి వచ్చి వెళుతుంటారు. అయినా నియోజకవర్గ ప్రజలు కానీ, కార్యకర్తలు, అభిమానులు ఎమ్మెల్యే బాలకృష్ణ ఎప్పుడు హిందూపురం వచ్చిన అంతే ఉత్సాహంతో ఉంటున్నారు. ఇటీవల ప్రతిపక్ష నాయకులు ఎమ్మెల్యే బాలకృష్ణపై సంచలన ఆరోపణ చేశారు. హైదరాబాదులో ఉండే బాలకృష్ణ, హిందూపురంలో పరిపాలిస్తున్నారంటూ విమర్శించారు. వారు చేసిన కామెంట్స్ హిందూపురంలో ప్రకంపనలు పుట్టించాయి. ప్రత్యర్థులకు హిందూపురంలో తాను స్థానికుడిని కాదు అని చేస్తున్న వ్యాఖ్యలకు.. అవకాశం ఇవ్వకూడదని ఎమ్మెల్యే బాలకృష్ణ నిర్ణయించుకున్నారు. దీంతో హిందూపురం పట్టణంలో సొంతింటి నిర్మాణానికి సిద్ధమయ్యారు. హిందూపురం సమీపంలోని వన్నమ్మ కాలనీలో సర్వే నెంబర్ 445లో 81 సెంట్ల భూమిని ఎమ్మెల్యే బాలకృష్ణ కొనుగోలు చేశారు. ఆ స్థలంలో మూడంతస్తుల భవనంతో పాటు.. స్విమ్మింగ్ పూల్, ఆహ్లాదకరమైన ఉద్యానవనం, ఇతర సౌకర్యాలతో ఇంటి నిర్మాణం చేపడుతున్నట్లు సమాచారం. తమ అభిమాన నటుడు, హ్యాట్రిక్ విక్టరీ కొట్టిన ఎమ్మెల్యే బాలకృష్ణ కొత్త ఇల్లు ఎలా ఉంటుందో అని హిందూపురంలో ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.



## గోదావరి పుష్కరాలకు భారీగా ఏర్పాట్లు

- నది కాలుష్యం కాకుండా కాపాడుతాం
- అసెంబ్లీలో మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

అమరావతి, నేటిధాత్రి:
ఏపీ అసెంబ్లీ సమావేశాలుఏడో రోజు ప్రారంభమయ్యాయి. సభ మొదలైన వెంటనే డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. గోదావరి పుష్కరాల సందర్భంగా నది కాలుష్యం జరగకుండా తీసుకునే చర్యలపై ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నిమ్మల రామానాయుడు సమాధానమిచ్చారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు 12 రోజుల పాటు గోదావరి పుష్కరాలు జరుగనున్నాయని తెలిపారు. ఈ పుష్కరాల్లో నది పవిత్రతను కాపాడటం సహా కాలుష్యాన్ని నియంత్రించేలా ప్రభుత్వం నిబద్ధతతో వ్యవహరిస్తుందని అన్నారు. డ్రెయిన్లతో పాటు, పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యం వల్ల నదికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు. భక్తుల రద్దీ పెరిగే అంచనాతో స్నాన ఘట్టాల సంఖ్యను పెంచామని వివరించారు. వివిధ శాఖల సమన్వయంతో నది కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. కాలుష్య నియంత్రణ మండలి సూచనలను కూడా పాటిస్తామని తెలిపారు. గోదావరి నది పవిత్రతను కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. కొన్ని చోట్ల జంతు కళేబరాలు, పౌల్ట్రీ వ్యర్థాలను నీటి వనరుల్లో కలిపేస్తున్నారని, ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరముందని నిమ్మల రామానాయుడు అభిప్రాయపడ్డారు.

## పోలీస్ క్రీడలు ప్రారంభించిన మంత్రి అనిత

### పని ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని వెల్లడి



అమరావతి, నేటిధాత్రి:
అమరావతిలోని మంగళగిరి 6వ బెటాలియన్ ఏపీఎస్పీ వేదికగా జరిగిన రెండవ ఆల్ ఇండియా పోలీస్ సౌత్ జోన్ టి20 క్రికెట్ టోర్నమెంట్‌ను ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇతర ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఘనంగా ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం ప్రజా భద్రత కోసం 24 గంటలు శ్రమించే మన పోలీసు సోదరులకు మానసిక ఉల్లాసం మరియు ఐక్యతను పెంపొందించ డానికి ఇటువంటి క్రీడలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. సుమారు 6 రాష్ట్రాల నుండి వచ్చిన 10 జట్లకు



శుభాకాంక్షలు తెలుపుతూ.. క్రీడల్లో గెలుపోటముల కంటే క్రీడా స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మన అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్న తరుణంలో, ఇలాంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాలు ఇక్కడ జరగడం శుభపరిణామమని పేర్కొన్నారు. ఫిబ్రవరి 20 నుండి 24 వరకు ఈ టోర్నమెంట్ జరగనుంది.

## పబ్జీ ఆడే జగన్‌కు క్రికెట్ గురించి ఏం తెలుసు

### హోంమంత్రి అనిత ఘాటు వ్యాఖ్యలు



అమరావతి, నేటిధాత్రి:
ఏపీ హోం మంత్రి అనిత అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. 'గణతంత్ర దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం నాడు జాతీయ జెండా ఎగరేయకుండా..
ప్యాలెస్‌లో పబ్జీ ఆడేవాళ్లకు క్రికెట్ మ్యాచ్ టీవీలో చూస్తే సరిపోతుందనే ఆలోచనలే వస్తాయి. భారత్ - పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ అంటే ప్రతీ భారతీయుడు ఇండియా గెలవాలని కోరుకుంటాడు. టీమ్ ఇండియాను ప్రోత్సహించి, ఆ గెలుపులో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలనుకుంటారు. దేశ భక్తి, దేశం పట్ల గౌరవం ఉన్న ఎవరికైనా ఇది అర్థమవుతుంది. మంత్రి లోకేశ్ సొంత ఖర్చులతో మ్యాచ్ చూసేందుకు కొలంబో వెళ్లారు. దేశాన్నే కించపరిచే జగన్‌కు దేశభక్తి గురించి చెప్పినా అర్థం కాదు' అని అనిత మండిపడ్డారు. ఆ రోజు ప్రజలంతా టీమ్‌ఇండియా గెలుపు చూస్తే.. వైకాపా వాళ్లు మాత్రమే లోకేశ్ విషయంలో తప్పులు చూశారని విమర్శించారు. ప్రజలు మాత్రం లోకేశ్‌లో దేశభక్తిని చూశారని పేర్కొన్నారు.

## తిరుమలకు నెయ్యి సరఫరాపై వైసిపి వాయిదా తీర్మానం

అమరావతి, నేటిధాత్రి:
మండలిలో వైఎస్సార్‌సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. తిరుపతి లడ్డూ ప్రసాద అంశం, హెరిటేజ్ సంస్థకి అనుబంధంగా ఉన్న ఇందాపూర్ డెయిరీ, టీటీడీకి నెయ్యి సరఫరా చేయడంపై సభలో చర్చించాలని కోరుతూ వాయిదా తీర్మానం చేశారు. శాసనమండలికి ర్యాలీ వచ్చిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు.. భోలే బాబా.. చంద్రబాబా.. చంద్రబాబా.. ఆలీబాబా అంటూ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీలు నినాదాలు చేశారు. ఇందాపూర్, హెరిటేజ్ లింకులపై చర్చించాలని వైఎస్సార్‌సీపీ డిమాండ్ చేసింది. శ్రీవారి లడ్డూపై చంద్రబాబు నిందలు మోపారని శాసనమండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. దేవదేవుడి ధనాన్ని లూటీ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. బాబు ప్రభుత్వం పెట్టిన డొల్ల బడ్జెట్‌పై చర్చ జరగాలని ఆయన డిమాండ్ చేశారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999